

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 03, డిసెంబర్ 2024 16 పేజీలు

కోదాడ నియోజకవర్గ అభివృద్ధి మా లక్ష్యం

100 కోట్లతో రోడ్లు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

# సంక్రాంతి తర్వాత.. రైతు భరోసా

**కోదాడ డిసెంబర్ 2 ప్రభాతవార్త:** సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్నట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ నియోజకవర్గంలో 100 కోట్ల తో రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సోమవారం మోతే, నడిగూడెం మునగాల మండలాల్లో, కోదాడ మున్సిపల్ పరిధిలో 100 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆయన శంఖుస్థాపన చేశారు.



2 లో..

మంత్రి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలోని ప్రజలకి సాగు నీరు అందించి మంచి పంటలు పండే విధంగా చర్యలు తీసుకుంటామని,40 కోట్లతో రెడ్డి గుంటకు లిఫ్ట్ మంజూరు చేశామని,సాగునీటికి, తాగునీటికి, విద్య కొరకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఒక సంవత్సర పాలనలోనే 10 సంవత్సరాలు చేయని అభివృద్ధి చేసి చూపించామని, కాళేశ్వరం ద్వారా చుక్కనీరు రాకపోయినా ఈ వానాకాలం రాష్ట్రంలో 66.7 లక్షల ఎకరాలలో 45 లక్షల మంది రైతులు 1503 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించారని దేశంలో మరెక్కడ

# మోడీ విధానాలతో.. దేశానికి ముప్పు





**మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త** దేశంలో సిపిఎం పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీలకు అదాని, అంబాని ముడుపులు అందాయని, ప్రధాని మోడి విధానాల వల్ల భవిష్యత్‌లో దేశానికి ముప్పు వాటిల్లుతుందని సిపిఎం పొలిల్‌బ్యూరో సభ్యుడు బి.వీ.రాఘవులు అన్నారు.

దేశంలో సిపిఎం తప్ప అన్ని పార్టీలకు అదాని, అంబానీ ముడుపులు

మోడీ విధానాలతో రైతులు దివాలా తీస్తున్నారు..

పోరాటాలతోనే ప్రభుత్వాలకు బుద్ది

సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వీ.రాఘవులు

2 లో..

# టెండర్ పెండర్

## నిధులున్నా ముందుకు రాని గుత్తేదారులు



2 లో..

అధికారుల ఉదాశీనతపై విమర్శలు

కాగితాలకే పరిమితం అవుతున్న అభివృద్ధి నిధులు

పలుమార్లు టెండర్లకు నోటిఫికేషన్ జారీ

ముందుకు రాని గుత్తేదారులు

పరమ చెత్తగా మారుతున్న రహదారులు

ప్రయాణికులకు తప్పని తిప్పలు

**భువనగిరి, ప్రభాతవార్త :** కోట్లాది రూపాయలు మంజూరు అవుతున్నా జిల్లాలో గతుకుల రోడ్ల రూపురేఖలు మాత్రం మారడం లేదు. నిధుల మంజూరుకే ఆపసోపాలు పడి స్థానిక ప్రజాప్రతినిధులు నిధులు మంజూరు చేయించుకున్న యేండ్లు గడుస్తున్నా గతుకుల రోడ్ల రూపురేఖలు మాత్రం మారడం లేదు. నిధులున్న గుత్తేదారులు ముందుకు రాకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటనేది అంతుచిక్కని ప్రశ్న. నిత్యం అడుగు తీసి అడుగు తీసి అడుగులు వేయలేనంత అధ్వానంగా మారిన బీటీ రోడ్ల రూపకల్పనకు ప్రజాప్రతినిధులు చొరవ చూపుతున్నా టెండర్ ప్రకటనలో ఏ ఒక్క కాంట్రాక్టర్ పాల్గొనకపోతుండడంతో అభివృద్ధి నిధులు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఫలితంగా జిల్లాలోని అనేక మండలాలకు మంజూరు అయిన బీటీ రోడ్ల మరమ్మత్తుల కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం అవుతున్నాయి.

ప్రధానంగా జిల్లాకే మారుమూల ప్రాంతం అయిన గుండాల మండలం. ఈ మండలంలోని ప్రధాన రోడ్లన్ని అడుగు తీసి అడుగులు వేయలేనంత పరమ చెత్తగా మారడంతో ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే అరచేతిలో ప్రాణాలను

## టెండర్ .. వండర్

(మొదటి పేజీ తరువాయి..)

పెట్టుకొని సాహసం చేయాల్సిన దుస్థితి దాపురించింది. గుండాల మండల కేంద్రం నుంచి వయా గంగాపురం మీదుగా సూర్యాపేట -జనగామ రోడ్డు, సీతారాంపురం క్రాస్ రోడ్డు నుంచి వయా మరిపడగ మీదుగా సూర్యాపేట, జనగామ రోడ్డు వరకు పీడబ్ల్యూటీ రోడ్డు నుంచి వెల్మజాల, వయా బూజ్జుబావి గ్రామాలకు వెళ్ళే బీటీ రోడ్లకు పక్క మరమ్మత్తులు చేయడానికి కోట్లాది రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ రోడ్లకు అభివృద్ధి పనులు చేపట్టడానికి ఏడు పర్యాయాలు సంబంధిత అధికారులు టెండర్ నోటిఫికేషన్లు జారీ చేసినా ఏ ఒక్క గుత్తేదారు పనులు చేయడానికి ముందుకు రాకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. సీతారాంపురం వయా మరిపడగ రోడ్డుకు రూ.117లక్షలు, చౌదరిపల్లి నుంచి పల్లెపాడు వెళ్ళే రోడ్డుకు రూ.90లక్షలు, టీడబ్ల్యూ రోడ్డు నుంచి గంగాపురం వెళ్ళే రోడ్డుకు రూ.134 లక్షలు నిధులు మంజూరు అయ్యి యేండ్లు గడిచిపోతున్నాయి. అలాగే రామన్నపేట నుంచి ఎన్నారం వరకు వెళ్ళే రోడ్డు మరమ్మ త్తులకు ఒక కోటి రూ.80లక్షలు, అమ్మనబోలు నుంచి సూరారం వెళ్ళే రోడ్డు మరమ్మత్తులకు రూ.147లక్షలు మంజూరై 12 సార్లు టెండర్లు పిలిచినా ఏ ఒక్క గుత్తేదారి టెండర్ నోటిఫికేషన్లో పాల్గొనకపోవడం గమనార్హం. అలాగే రామన్నపేట నుంచి ఎన్నారం వెళ్ళే మరో రోడ్డుకు సుమారుగా 241 లక్షల నిధులు మంజూరై సంబంధిత అధికారులు 11 సార్లు టెండర్ నోటిఫికేషన్ జారీ చేసినా అభివృద్ధి నిధులు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. దశాబ్దాల తరబడి కోట్లాది రూపాయలు మంజూరై శిలాఫలకాలకే పరిమితం అవుతుం డడంతో పరమ చెత్తగా మారిన రోడ్లపై ప్రయా ణం చేసే ప్రయాణికులు నరకయాతనలు అనుభవిస్తున్నారు. ప్రభుత్వం ఒక వైపు మారు మూల గ్రామీణ ప్రాంతాల్లోని మట్టిరోడ్లను సైతం పక్కా రోడ్లుగా మార్చేందుకు నిధుల మంజూ రులో పెద్దపీట వేస్తున్నామని ఒక వైపు చెపుతు న్నా ఆచరణలో మాత్రం అందుకు భిన్నమైన వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇందుకు నిలువెత్తు నిదర్శనం అందుకు పది సార్లు టెండర్లు నోటిఫికేషన్ జారీ చేసిన గుత్తేదారులు పనులు చేయడానికి ముందుకు రాకపోవడం వెనుక చేసిన పనులకు సకాలంలో బిల్లులు రావు అనే సందేహం నెలకొన్నందు వల్లనే ఈ పరిస్థితులు తరుచూ చోటుచేసుకుం టున్నాయనో ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యంత పరమ చెత్తగా మారిన గతుకుల రోడ్లను రూపు మార్చేందుకు సమగ్ర మైన నివేదికలు రూపొందించి స్థానిక ప్రజాప్ర తినిధుల ముందు ఉంచాల్సిన అధికారులు సైతం అటువైపు దృష్టి సారించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిత్యం గతుకుల రోడ్ల మీద సాహసం చేస్తూ ప్రయాణిస్తున్న ప్రయాణికుల కష్టాలను తీర్చేందుకు నిధులు మంజూరు చేయడంతో పాటు నిధులు మంజూరై యేండ్లు గడిచిపోయి శిలాఫలకాలకే పరిమితమవుతున్న కోట్లాది రూపాయల అభివృద్ధి నిధుల పనులను ముందు కు ఏ మేరకు తీసుకుపోతారో వేచిచూడాల్సిందే.

# సంక్రాంతి తర్వాత రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి..)

ఇంత పంట రాలేదని మంత్రి తెలిపారు. సన్నాలకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నాం సుమారుగా 40 వేల కోట్ల రూపాయలు ఈసారి వరి ధాన్యం పంట వల్ల రైతుల ఖాతాలో జమ చేస్తున్నాం మంచిగా పాలన అందిస్తు అందరి ఆశీస్సులు పొందుతున్నాం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలువరుస్తున్నామని,మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా అందిస్తున్నామని,రైతు భరోసా సంక్రాంతి పండుగ తర్వాత రైతు ఖాతాలో జమ చేస్తామని,వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల కొరకు మెస్ చార్జీలు డైట్ చార్జీలు పెంచుతూ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి అన్నారు. కోదాడ పట్టణ పరిధిలో లారీ ఆఫీస్ నుండి వై జంక్షన్ వరకు నాలుగు లైన్ రోడ్డు విస్తరణకు 3.30 కిలోమీటర్ల గాను 18 కోట్ల రూపాయలు, పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సబ్ డివిజన్ కార్యాలయం భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయటం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని ఈ రోడ్లు పూర్తి అయితే ప్రజల ఆస్తుల ధరలు పెరుగుతాయని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యత విషయం లో రాజీ పడకుండా మన్నిక కాలం ఎక్కువ ఉండేలా మెరుగైన రోడ్లు నిర్మించాలని మంత్రి అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కోదాడ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, గరినే శ్రీధర్, ఆర్డీఓలు సూర్యనారాయణ, వేణుమాధవ్, ఏసీపి నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, తాసిల్దార్ లు, ప్రజాప్రతినిధులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడి విధానాలతో భవిష్యత్‌లో దేశానికి ముప్పు

(మొదటి పేజీ తరువాయి..)

సిపిఎం నల్లగొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా సోమవారం మిర్యాలగూడలో వేలాది మందితో మహాప్రదర్శననిర్వహించారు. అనంతరం ఎన్ఎస్‌పి క్యాంపులో జరిగిన మహాప్రదర్శనలో కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మిలతో కలిసి బహిరంగ సభలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. ప్రజలకు మాత్రం పేదరికం వచ్చేలా విధానాలను అనుసరిస్తున్నారన్నారు. రైతు చట్టాలను రద్దు చేశారని, గతంలో ఢిల్లీలో రైతులు ఉద్యమం చేపట్టగా మోడి వెనక్కి తగ్గారని, ఆ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు మరోమారు రైతులు ఢిల్లీ బాట పడుతున్నారని, రైతులకు కనీసం గిట్టుబాటు ధర చట్టం తేవాలని, సంక్షోభం నుండి వ్యవసాయాన్ని కాపాడాలని, ఢిల్లీ ఆందోళనలో అమరులైన రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదువాలని, ఆ సమయంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మోడి విధానాల వల్ల రైతులు దివాలా తీస్తున్నారని, అప్పులు, ఆత్మహత్యలు పెరిగి గ్రామాలను వదిలి పట్టణాలకు వసల వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ భారాలను పేదలపై మోపేందుకు గతంలో అదాని తెలంగాణకు రూ.2022కోట్లు, ఆంధ్రాకు రూ.1750కోట్లు లంచంగా ఇచ్చాడని ఆరోపించారు. రూ.2.యూనిట్కు దొరికే విద్యుత్ రూ.2.49 పెట్టి జగన్ ఒప్పందం చేసుకున్నాడని ఆరోపించారు. దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ నిజాయితీగా లేదని, సిపిఎం పార్టీ మాత్రమే పేదల కోసం నిజాయితీగా పనిచేస్తుందన్నారు. రాబోయే కాలంలో మోడి ప్రభుత్వం భూములను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకు అగ్రిస్టాట్ పథకాన్ని తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాడని, దీని ద్వారా రైతు ఐడికార్డుతో భూమికి అనుసంధానం చేసి కంప్యూటీకరణ చేసి కొనుగోలు, అమ్మకాలు సులువుగా జరిగేందుకు వెసులుబాటు కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రాలకు హక్కులు లేకుండా మోడి కొత్త చట్టాలు తీసుకొస్తున్నారని, దాని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీలుగా మారే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు తిరగబడితే ప్రభుత్వాల మనుగడ కష్టమని, ఇటీవల శ్రీలంక, నేపాల్లో జరిగిన పరిణామాలే ఉదాహరణ అన్నారు. లగచర్లలో ఫార్మాకంపెనీ రద్దు కమ్యూనిస్టులు ముందుండి పోరాడడ వల్లనే సాధ్యమైందని గుర్తు చేశారు. ఎర్రజెండాకు పూర్వ వైభవం తేవాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్నఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగం దివాళా తీశాయన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటిలతో పాటు చేసిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి,నారి ఐలయ్య, డబ్బీకార్ మల్లేష్, సయ్యద్ హాసం, కందాల ప్రమీల, ప్రభావతి, నాగార్జున, లక్ష్మీనారాయణ, కున్‌రెడ్డి నాగిరెడ్డి, బండా శ్రీశైలం, జిల్లాకమిటి సభ్యులు, వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, అయూబ్, రాగిరెడ్డి మంగారెడ్డి, వీరాచారి, వాడపల్లి రమేష్, డివైఎఫ్ఐ నాయకులు అంజద్, రవినాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, ఖమ్మంపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లయ్య మృతిపట్ల సంతాపం, శ్రద్ధాంజలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నకిరేకల్ ఇంచార్జ్ యాతాకుల అంజయ్య తండ్రి యాతాకుల ఎల్లయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల పలువురు నాయకులు కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు.తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంటు మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య, మాజీ మండల అధ్యక్షుడు బందారపు శివకుమార్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి చింత రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు తదితరులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ప్రజావాణి లో వచ్చే ప్రతి అర్జీ ని పరిష్కరించాలి

## ప్రజావాణికి 72 దరఖాస్తులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట డిసెంబర్ 02 ప్రభాతవార్త

ప్రజావాణి లో వచ్చే ప్రతి దరఖాస్తుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి. రాంబాబు తో కలసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లు వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులకు సూచించారు. ఆయా శాఖలలో ఇప్పటి వరకు ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఆగష్టు30 నుండి సెప్టెంబర్ మొదటి వారం వరకు సంభవించిన తుఫాన్ వలన నష్టపోయిన వివిధ శాఖలకు సంబంధించిన ఆస్తులకు నష్ట పరిహారం చెల్లించు నిమిత్తం విపత్తు నివారణ కమిటీ మంగళవారం జిల్లాకు వస్తున్న సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన అనగా ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీరాజ్ రోడ్లు, స్కూల్, కాలేజీ కస్తూర్బా విద్యాలయాల బిల్డింగ్స్, వ్యవసాయ శాఖ కు సంబంధించిన నష్టం,ఉద్యానవన శాఖ శాఖకు సంబంధించిన నష్ట వివరాలను ఆయా శాఖల అధికారులు రిపోర్టు తయారుచేసి నష్టం వివరాలను, వాటికి సంబంధించిన ఫోటోలను ఆల్బమ్ రూపంలో తయారుచేసి అందజేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి లో భూ సమస్య లపై 32 దరఖాస్తులు, ,డి. ఆర్. డి. ఓ 7, మున్సిపాలిటీ 4, డిపిఓ 1, డిఏఓ2, డిఎం.హెచ్. ఓ 3 ఇతర శాఖలకు సంబంధిం 23, మొత్తం 72 దరఖాస్తు లు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకై పంపించటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆఓ అశోక్, సిపిఓ ఎల్ కిషన్, డి డబ్ల్యూ ఓ నరసింహారావు , డిఎంహెచ్ఓ కోటాచలం, గిరిజన సంక్షేమ శాఖ అధికారి శంకర్,డిపిఓ నారాయణ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, డిఎఫ్ఓ సతీష్ వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు

## రామలింగస్వామి కృప అందరికీ ఉండాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



మన తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా ఉన్న తెలంగాణ శ్రీశైలం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి కృప మండల ప్రజలందరికీ కలగాలని, అందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప మాలాధరులు షాపల్లి నుండి చెర్వుగట్టు వరకు పాదయాత్ర చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాదయాత్రలో స్వాములు గ్రామ మాజీసర్పంచ్ కర్నాటి ఉపేందర్, పిల్లి జానయ్య, కట్ట జానయ్య, మాండ్ర వెంకన్న, కార్తీక్ , శబరినాథ్,అఖిల్ తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# పలు దొంగతనాల కేసులలో ఉన్న నేరస్తుడి అరెస్టు

రిమాండ్ తరలింపు

డి.ఎస్.పి, కె శివరామ్ రెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 2** తేది 14.11.2024 రోజున ఫిర్యాదిరాలు అయిన మంచికంటి లక్ష్మమ్మ తండ్రి పర్వతాలు, మునుగోడ్ రోడ్డు, ఈద్గా ఎదురుగా, నల్గొండ పట్టణం తేది 24.10.2024 రోజున రాత్రి సమయంలో తన ఇంటిలో ఉన్న సాయి బాబా గుడిలో గుర్తు తెలియని దొంగలు పడి గుడిలో ఉన్న ఒక తులం బరువు గల వెండి చైన్, రెండు తులాల బరువు గల వెండి లాకెట్, మరియు గుడిలోని హుండీ పగులకొట్టి అందులో ఉన్న సుమారు 4000/ రూపాయలను దొంగిలించుకుని వెళ్ళిపోయారు అని ధరఖాస్తు ఇవ్వగా , నల్గొండ 1 వ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ గారు క్రైమ్ నెంబర్ 280/2024 విభాగము 331(4) , 305(బి) బీఎన్ఎస్ (457, 380 ఐపిసి) లో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినారు. పరిశోధనలో భాగముగా నిన్నటి రోజు అనగా తేదీ 01.12.2024 రోజున సాయంత్రం వాహనాల తనిఖీ చేస్తుండగా నెంబర్ ప్లేట్ లేకుండా వెళ్తున్న డ్యూక్ బైక్ ని ఆపి డాక్యుమెంట్స్ అడుగగా అనుమానాస్పదంగా సమాధానాలు చెప్తూ ఉండటంతో, అదుపులోకి తీసుకుని విచారించగా ఇతను పేరు పోలిశెట్టి కార్తీక్ తండ్రి యాదగిరి మాధవ్ నగర్ నల్లగొండ కు చెందిన ఇతను అట్టి మోటార్ సైకిల్ ని పంజగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం చేసినట్లు ఒప్పుకుని, అదే విధంగా నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లో మునుగోడ్ రోడ్డు లో సాయి బాబా గుడిలో దొంగతనం చేసిన విషయం కూడా ఒప్పుకున్నాడు. అతని నుండి వెండి




చైన్, వెండి బిళ్ళ ని అతని నుండి స్వాధీనం చేసుకోనైనది. నేరస్తుడు గతములో నల్గొండ వన్ టౌన్, టూ టౌన్, సంగారెడ్డి, గుంటూర్, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో (06) దొంగతనములు చేసి అరెస్టు అయి బెయిల్ పై బయకు వచ్చిన వెంటనే, జైల్ లో పరిచయం అయిన ధనావత్ తిరుపతి తో కలిసి పంజగుట్ట పోలీస్ స్టేషన్ లో మోటార్సైకిల్ దొంగతనం, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఒక ఇంట్లో దొంగతనం, నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో మోటార్ సైకిల్ దొంగతనం, ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆటో దొంగతనం, నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంట్లో దొంగతనం, హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంట్లో దొంగతనం మొత్తం(8) చేసినాడు. ఇట్టి నేర ఛేదనలో పాల్గొనిన పోలీసు అధికారులు ఏ. రాజ శేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, ఎస్ఐ యు సురేష్ సిబ్బంది విష్ణు, షకీల్, దుర్గయ్య సైదులుని అభినందించారు.

## నేరాలు-దారుణాలు

## అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయి పట్టివేత

**కోదాడ డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



కోదాడ పట్టణ మండల పరిధిలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వాహన తనిఖీలలో అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ శంకర్ తెలిపారు సోమవారం మండల పరిధిలోని చిమ్మిరియాల క్రాస్ రోడ్డు వద్ద ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీలలో ఒక ద్విచక్ర వాహనంపై ఇరువురు వ్యక్తులు 250 గ్రాముల గంజాయితో ప్రయాణిస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు అదేవిధంగా పట్టణ పరిధిలో చేసిన వాహన తనిఖీలలో ద్విచక్ర వాహనంపై 150 గ్రాముల గంజాయితో వెళుతున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు

## కరెంటు షాక్ తో మహిళా మృతి

**నాగారం డిసెంబర్ 2 ప్రభాతవార్త**



కరెంటు షాక్ తో మహిళా మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి ఈటూర్ ఆవాస గ్రామం ప్రగతి నగర్ లో చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గంట గీత (49) సంవత్సరాలు రోజు మాదిరిగానే పాలు పిండడానికి దాదాపు 8 గంటల సమయంలో పశువుల కొట్టంలోకి వెళ్ళింది. పశువుల కోసం వేసిన రేకుల షెడ్డు ఇనుప స్తంభం విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుత్ సరఫరా అవుతుంది. విషయం తెలియక తను ఇనుప స్తంభాన్ని పట్టుకోవడంతో కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త ఇద్దరు పిల్లలు కలరు. మృతురాలు భర్త గంట రామాంజన రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఐలయ్య తెలిపారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్ కు ప్రత్యేక అవకాశం

**హాలియా, ప్రభాతవార్త , డిసెంబర్ 2:**

వివిధ కారణాలతో చదువు మధ్యలో మానివేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టీవోఎస్ఎస్)ఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ఈ నెల రెండో తేదీ నుంచి 11వ తేదీ వరకు అడ్మిషన్లు పొంది కోర్సులు పూర్తి చేసుకోవాలని హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ గుండా కృష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ పదవ తరగతి అడ్మిషన్ల కోసం వారు చదివిన రికార్డు షీట్,ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం,ఫోటో సమర్పించాలని,ఇంటర్ అడ్మిషన్ల కోసం పదవ తరగతి పాస్ మెమో (జి),టీసీ, కులధృవీకరణ పత్రం,ఆధార్ కార్డు,ఫోటో తో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. ఇంటర్ కోర్సు ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చని టీనిది ,బీనిది , దినిది కోర్సులలో ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం లో అవకాశం ఉందని మిగతా వివరాలకు 9010750686 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**పెద్దవూర, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** పులిచర్ల సబ్‌స్టేషన్‌లో మెయింటెనెన్స్ వర్క్స్ మంగళవారం జరుగుతున్నవి. ఉదయం 9.30 గంటల నుండి 12.30 గంటల వరకు 33/11కెవి పని జరుగుతున్నది ఈ విషయాన్ని వినియోగదారులు గమించాలని టీజీఎస్‌పీడీసీఎల్ ఏఈఈ దాసయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పులిచర్ల సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న పులిచర్ల, ఉట్లపల్లి, గేమ్యానాయక్ తండా, కోమటికుంటతండా, బాసన్‌బాయ్ తండా, కంసాని గూడెం, గడ్డమీదితండా, యల్లాపురం, పెద్దగట్టు, బూడిద గట్టు, జక్కలోని బావి, బానాలకుంట తండా, జగ్రామ్ తండా గ్రామాలు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగును. కావున గృహ, వాణిజ్య వినియోగదారులు, రైతులు విద్యు ్యత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు.

## రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 2:**



ప్రజా విజయోత్సవాల సందర్భంగా నవంబర్ 30వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించిన పాఠశాలల స్థాయి జిల్లా వ్యాసరచన పోటీల్లో హాలియా మున్సిపాలిటీ లోని ఆకాంక్ష పాఠశాల విద్యార్థి మహమ్మద్ ఇలియాస్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి కయ్యారు. జిల్లా వ్యాసరచన పోటీల్లో జిల్లా నలు మూలల నుండి వచ్చిన విద్యార్థులు పోటీ పడగా జిల్లా మొత్తంలో ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఇందులో భాగంగా ఆకాంక్ష విద్యార్థి మహమ్మద్ ఇలియాస్ ఎంపికైనట్లు జిల్లా ఉన్నతాధికారులు ప్రకటించారు. మండల స్థాయిలో ఇలియాస్ మొదటి స్థానం సంపాదించారు. ఈనెల 3 తేదీన హైదరాబాద్ లోని ఎస్సీఈఆర్టీ క్యాంపస్ లో జరిగే రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో మహమ్మద్ ఇలియాస్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

## విక్రం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చింతపల్లి,2డిసెంబర్,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామానికి చెందిన చెట్టిమల్ల విక్రం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సోమవారం ఘడియ గౌరారంలో విక్రం తల్లిదండ్రులు వెంకటమ్మ, వెంకయ్య కుటుంబ సభ్యులను మాల మహానాడు నాయకులు పరామర్శించి ,10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బహుజన జిల్లా కోఆర్డినేటర్ యేకుల రాజారావు మాట్లాడుతూ చెట్టిమల్ల విక్రం చనిపోవడం బాధాకరమని అన్నారు.విక్రం మరణంపట్ల నాయకులు కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు యేకుల సురేష్,నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శి మేడ సైదులు,అడ్వకేట్ నూనె సురేష్,పంబాలి వెంకటయ్య,ఎర్ర వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవ తోనే నాయకులకు గుర్తింపు

**......కోదాడ , డిసెంబరు 2 ప్రభాతవార్త:**

ప్రతి రాజకీయ నాయకుడికి సమాజ సేవతోనే గుర్తింపు లభిస్తుందని, నిత్యం ప్రజా సమస్యలపై స్పందించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అభిప్రాయపడ్డారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో లక్ష్మీనారాయణ రెడ్డి పాత్ర కీలకమైనదని, ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి పాటుపడాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి వచ్చి శాలువాలు బొకేలతో వారికి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, కోళ్ల ప్రసన్నలక్ష్మి కోటిరెడ్డి, షాబుద్దీన్ కర్రీ శివ సుబ్బారావు, షఫీ, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, ప్రెస్ క్లబ్ (143 )అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కే ఎల్ ఎన్ ప్రసాద్, గరిన శ్రీధర్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నలజాల శ్రీనివాసరావు, మందలపు శేషు, వంది తిరుపయ్య తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## వాయు కాలుష్యంపై విద్యార్థులకు అవగాహన

**చింతపల్లి,2డిసెంబర్,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కస్తూర్బా బాలికల విద్యాలయంలో సోమవారం జాతీయ వాయు కాలుష్య దినోత్సవం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డా.శ్రీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాయు కాలుష్యంపై జాగ్రత్తలు వహించాలని విద్యార్థులకు సూచించారు. పెరుగుతున్న వాయు కాలుష్యం కారణంగా జరిగే ముప్పుపై విద్యార్థి దశనుండే వాయు కాలుష్య నివారణకు శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మి,కెజి విపి స్పెషల్ ఆఫీసర్ వాసవితోపాటు ఆరోగ్య సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# బిటి రోడ్డు పనలకు మంత్రి ఉత్తమ్ కుమార్ శంకుస్థాపన

బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో నిరాదరణకు,నిర్లక్ష్యానికి గురి

కాంగ్రెస్ పాలనలో అన్ని గ్రామాలు ప్రగతి విప్లవం కొనసాగుతోంది

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**అనంతగిరి డిసెంబర్ 02 ప్రభాత వార్త:** కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం అనంతగిరి మండల కేంద్రం నుండి చనుపల్లి వరకు రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించి తలపెట్టిన డబల్ బీటీ రోడ్డు పనులకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో పాటు స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులను వేగ వంతంగా పూర్తి చేయాలన్నారు.అనంతగిరి మండల కేంద్రానికి నలువైపులా డబుల్ రోడ్డు తో సుందరంగా మరబోతుందని,అనంతగిరి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో నిరాదరణకు,నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు,మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,నాయకులు బుర్ర పుల్లారెడ్డి,చుండూరు వెంకటేశ్వర్లు,కొణతం ఉమా శ్రీనివాస్ రెడ్డి,బాబు నాయక్,ముత్తినేని కోటేశ్వరరావు,వెంకట్ రెడ్డి, దేగబాబు, వేనపల్లి పెద్ద వెంకటేశ్వరరావు,చిన్న వెంకటేశ్వరావు,వివిధ శాఖల అధికారులు,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

గురుకుల పాఠశాలను సందర్శించిన మంత్రి



**మునగాల డిసెంబర్ 2 ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా విద్యా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు గురుకులాలసమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని భారీ నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు, సోమవారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో ఉన్న బీసీ గురుకుల బాలుర పాఠశాలను ఆయన సందర్శించారు, సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో ఆయన ముచ్చటించి వారికి పాఠశాల నందు కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉన్నదని, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న విద్యా వసతిని వినియోగించుకొని భావి భారత పౌరులుగా తయారు కావాలని, విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన సూచించారు, అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల విద్యార్థులకు మరియు ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ సమీకృత గురుకుల ఆదర్శ పాఠశాల ఏర్పాటుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, ఏటిపి గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే ప్రారంభం ఈనెల 15 వరకు కొనసాగింపు



**నడిగూడెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త.** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలో సోమవారం కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం ప్రారంభమైంది. నడిగూడెం మండల కేంద్రం తో పాటు అన్ని గ్రాలమాలలో వైద్యాధికారి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నడిగూడెం హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి మాట్లాడుతూ కుష్టు వ్యాధి అనేది మైకో బ్యాక్టీరియా లెప్రే వల్ల కలిగే దీర్ఘకాలిక అంటు వ్యాధి. ఈ వ్యాధి ముక్కు మరియు నోటి బిందువుల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి ముఖ్యంగా చర్మం మరియు నరాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. చికిత్స చేయకుండా వదిలేస్తే పూర్తి అంగ వైకల్యం కలుగుతుంది. తొలి దశలో గుర్తించి చికిత్స చేయడం వల్ల వైకల్యాన్ని నివారించవచ్చు. కుష్టు వ్యాధి ఉన్న వ్యక్తితో కరచాలనం లేదా కౌగిలించుకోవడం భోజనం చేయడం, పక్క పక్కన కూర్చోవడం వంటి సాధారణ పరిచయం ద్వారా ఈ వ్యాధి వ్యాపించదు. అంతే కాకుండా రోగి చికిత్స ప్రారంభించినప్పుడు వ్యాధి వ్యాప్తి ఆగి పోతుంది. కావున ఒకవేళ కుష్టు వ్యాధి ఉందని నిర్ధారణ అయినా భయ పడాల్సిన అవసరం లేదని అన్నారు. శరీరంపై స్పర్శ లేని ఎర్రని రాగి రంగు మరియు గోధుమ రంగు మచ్చలు, కాళ్ళ చేతులలో తిమ్మిర్లు మరియు మొద్దు బారి ఉన్నచో కుష్టు వ్యాధిగా అనుమానించి ఆశ/ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ కేజియా, సుదర్శన్ సింగ్, విజయ్ కుమార్, వైద్య సిబ్బంది సుజాత,ఇందిర,రమాదేవి, మంజుల, విజయ కుమారి, సెకండ్ ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు

**చిలుకూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త.**



చిలుకూరు మండలంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమ వారం ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల పొలాల వద్ద కల్లాలలో రైతుల నుండి సభ్యత్వ నమోదును స్వీకరించారు. అనంతరం టిడిపి నాయకులు కొండ సోమయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదును పెంచి పార్టీ అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లు నరసయ్య. సాతులూరి గురవయ్య. కొల్లు సత్యనారాయణ. ఎస్కే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

## కోదాడ వార్త



# ప్రజలను చైతన్య పరచాలి

**నడిగూడెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త.**



స్థానిక కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 2 ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారిని నిర్మూలించాలని దీనికి ప్రతి ఒక్కరూ అవగాహన పొంద వలసిన అవసరం ఉందని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల దయా, సానుభూతి ప్రదర్శించాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నిక

**నడిగూడెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త.**



సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడిగా మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ సత్యనారాయణ రెండవసారి ఎన్నికయ్యారు. సూర్యాపేటలో జరిగిన జిల్లా సిపిఎం రెండవ మహాసభలో ఆయనను ఎన్నుకున్నారు. ప్రస్తుతము సత్య నారాయణ మండల సిపిఎం కార్యదర్శిగా పనిచేస్తున్నారు. పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అర్హులు అందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు ఇచ్చేందుకు ఉద్యమిస్తామన్నారు. తనపై ఎంత నమ్మకంతో జిల్లా కమిటీలో స్థానం కల్పించిన పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సత్యనారాయణ ఎంపిక పట్ల పలువురు సిపిఎం మండల నాయకులు హర్షం ప్రకటించారు.

## ప్రజా విజయోత్సవాలు

**నడిగూడెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త.** ప్రజా విజయోత్సవంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళా శాలలో సోమవారము ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయ్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వము ప్రజా విజయోత్స వాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు పాల్గొన్నారు.

## వేదనాయకం సేవలు మరువలేనివి

## మంత్రి ఉత్తంకుమార్

**నడిగూడెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త.**చాకిరాల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాతాకుల వేద నాయకం కాంగ్రెస్ పార్టీకి మరియు గ్రామానికి విశేష సేవలు అందించాడని పార్టీలో నీతి, నిజాయితీ, నిబద్ధతతో కూడిన సేవకునిగా పనిచేసి, సర్పంచ్ గా ఉన్న కాలంలో అనేక అభివృద్ధి పనులైన ఇంటింటికి నల్ల సదుపాయం, గ్రామానికి బస్సు సౌకర్యం, కొత్త సాకిరాల గ్రామానికి ప్రాథమిక పాఠశాల ,ఇల్లు లేని నిరుపేదలకు నూతన గృహాల మంజూరి లాంటి అనేక శాశ్వత కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలను పొందాడన్నారు, ఈ సందర్భంగా కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి తో కలిసి నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి యాతాకుల వేదనాయకం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు టి పి సి సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మరియు అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు ,మాజీ జడ్పీటీసీలు , వివిధ హోదాలో ఉన్న ప్రస్తుత మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ పెద్దవూర నూతన కమిటీలు ఎన్నిక

**పెద్దవూర, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ అమలుకై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాదిగ జాతి మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ మందకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల పెద్దవూర నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశం సోమవారం నిర్వహించారు. మండల కేంద్రంలో పెద్దవూర మండల నూతన కమిటీ ఎన్నిక సమావేశం ఎంఎస్పీ, ఎంఆర్ఎస్పీ రాష్ట్ర నాయకులు, మండల ఇంచార్జి అడెపు నాగార్జున మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎంఎస్పీ, ఎమార్పీఎస్ రాష్ట్ర సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి, ఎంఎస్పీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా ఇరిగి శ్రీశైలం మాదిగలు హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా భారత సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ద్వారా ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చట్టాన్ని సాధించుకోవడం జరిగింది. సాధించుకున్న వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వలన మాదిగ జాతికి తీ వ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. మందకృష్ణ మాదిగ సారథ్యంలో రాబోయే రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వర్గీకరణ అమలు దిశగా మరో పోరాటానికి సిద్ధం కావాల్సి న సందర్భం అనివార్యంగా ఏర్పడుతుందని, కాబట్టి జాతిని ఐక్యం చేయడం కోసం క్షేత్ర స్థాయంలో నిర్మాణం పటిష్టంగా తయారు చేయడంలో భాగంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ



పెద్దవూర మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ అధ్యక్షులు జిల్లా పవన్ మాదిగ, ఉపాధ్యాక్షులు చాట్ల శ్రీను మాదిగ, కార్యదర్శి పంగ పరమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఊరే ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పీ అధ్యక్షుడు కుక్కముడి ముత్యాలు మాదిగ, అధికార ప్రతినిధి తరి వెంకన్న మాదిగ, ప్రధాన కార్యదర్శి తరి ఏసు మాదిగ, ఈ కార ్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండల్ మాదిగ, బుడిగపాక సత్యనారాయణ, బుడిగపాక వెంకన్న, ఈగల ఈదయ్య, మల్లేపల్లి నరేందర్ మాదిగ, ఆడెపు సైదులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

### హాజరైన అదనపు పీడీ నవీన్




**కట్టంగూర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త** గ్రామాల్లో చేపట్టే ఉపాధి హామీ పనులను ఉపాధిహామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్ పేర్కొన్నారు. సోమవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై నిర్వహించిన 14వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పనులు అడిగిన వెంటనే కల్పించాలన్నారు. మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా గత 1 ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని 22 గ్రామ పంచాయితీల్లో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను సభలో చదివి వినిపించారు. మండలంలో మొత్తం రూ.5,93,13,213 కోట్లు ఖర్చు చేయగా కూలీలకు రూ.5,65,60,157, సామాగ్రికి రూ.27,58,056 చెల్లించినట్లు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. సామాజిక తనిఖీలో ఉపాధి సిబ్బందితో పాటు పంచాయితీ కార్యదర్శుల నుంచి రూ.24,562 లను రికవరీ చేయాలని అధికారులను ఈ సందర్భంగా అదనపు పీడీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీలు యామినిరెడ్డి, నర్సింహారావు, డీవీటి వేణుగోపాలరావు, ఫసియోద్దీన్, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, ఏవిఓ గౌతమి, ఏఈలు జమీల్, నవీన్, మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి, ఏపీఓ కడెం రాంమోహన్, పంచాయతీ కార్యదర్శులు కట్టబోయిన పెద్దయ్య, అశోక్ గౌడ్, జయసుధ, సాయి, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బంగారు నగలు అప్పగింత

**కట్టంగూర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

తనకు దొరికిన బంగారు నగలను అప్పజెప్పి నిజాయితీ చాటుకున్నాడు ఓ స్వామి. కట్టంగూర్ పరిధిలోని అంబటివాగు గ్రామానికి చెందిన మల్లెబోయిన లక్ష్మమ్మ గత నెల 28న కట్టంగూర్ ఏపీజీబీ బ్యాంకు వద్దకు తన కుమారుడితో కలిసి వెళ్లారు. తన వెంట తెచ్చుకున్న సంచిలోగల పాసుబుక్ తీస్తుండగా బంగారు ఆభరణాలు గల పర్సు కింద పడిపోయింది. బ్యాంకులో పని ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్లి చూడగా సంచిలో గల బంగారు నగలు కనపడలేదు. ఇది గమనించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఏపీజీవీబీ బ్యాంకులో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు కట్టంగూరు చెందిన పిల్లి ఈదయ్యగా గుర్తించారు. కాగా




ఈదయ్యను పోలీసులు పిలిచి విచారించగా బంగారు ఆభరణాలు తనకే దొరికాయని ఒప్పుకున్నాడు. అట్టి మూడు తరాల బంగారు ఆభరణాలను బాధితురాలికి సోమవారం కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ అందజేశారు. బంగారు నగలు ఇచ్చిన వ్యక్తిని ఎస్సై రవీందర్ శాలువా కప్పి సన్మానించారు. పోలీస్ సిబ్బంది దుర్గాప్రసాద్, ఉదయ్ ఉన్నారు.

# ఆత్మీయ సన్మాన సభలో అభినందనలు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



హైద్రాబాదులోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ భవన్ ఇంచార్జ్ , మాజి ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ సన్మాన సభను నిర్వహించారు. నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య కార్యక్రమంలో పాల్గొని శ్రీనివాస్ రెడ్డి దంపతులను సన్మానించి అభినందనలు తెలిపారు.

# నైపుణ్యాలతో కూడిన విద్యను అందిపుచ్చుకోవాలి

**పెద్దవూర, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** విద్యార్థులు ఎప్పటికప్పుడూ నైపుణ్యాలతో కూడిన విద్యను అందిపుచ్చుకోవాలని ఎంఈవో తరి రాముల అన్నారు. సోమవారం పెద్దవూర గిరిజన గురుకుల పాఠశాల తరపున ఉచితంగా ఐఐటీ సాధించిన పవన్, శివాజీ విద్యార్థులకు ల్యాప్‌టాఫ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తన భవిష్యత్తుకు తామే బంగారు బాటలు వేసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంఈవో తరి రాము, ప్రిన్సిపాల్ మంగ్తా భూకా , వైస్ ప్రిన్సిపాల్ మధుసూదన్, వార్డెను పరుశరామ్, సిబ్బంది పాల్గొన్నారు.



# శివాలయంలో పూజలు..

## దివ్య కాంతులు

### కార్తీక మాసం చివరిరోజు ఆలయాలో దీపోత్సవం





**చిట్యాల రూరల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త** : ఆరనీకుమా ఈ దీపం కార్తీక దీపం... చెరసీ నీ పాదపీఠం కర్పూర దీపం అంటూ భక్తులు శివుడిని ఆరాదించారు. కార్తీక మాసంలో చివరి ఆదివారం కావటంతో రాత్రి చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని శ్రీసీతారామాంజనేయ సహిత అంబిక జగదీశ్వ రాలయం భక్తజనంతో కిటకిటలాడింది. ఆలయం ఆవరణలో మహిళలు ఓం, శంఖుచక్రాలు, స్వస్తిక్, శివలింగం వంటి పలు ఆకారాల్లో పూలతో ప్రత్యేకంగా అలంకరించి వాటి చుట్టూ దీపాలు పెట్టి వెలిగించి దీపోత్సవం నిర్వహించగా ఆ ప్రాంతమంతా దీపకాంతుల్లో ప్రత్యేక శోభను సంతరించుకుంది. ఆలయ అర్చకులు బోగ మహేష్ పంతులు ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారి రూపం భక్తులను ఆకట్టుకుంది. వేద మంత్రాల మధ్య ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీపారాదన పూజలు చేశారు. ఈకార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

# పెద్దకాపర్తిలో దేవాలయ ప్రభుత్వ భూములను రక్షించాలి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవిన్యూ అధికారులు, ఎండోమెంట్ శాఖ అధికారులు రక్షించాలని కోరుతూ ఆగ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు తహసీల్దార్ కృష్ణనాయక్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అధికారులు వెంటనే స్పందించి గ్రామంలోని ప్రభుత్వ భూములకు, దేవాదాయ ధర్మదాయ శాఖ భూములకు హద్దులను నిర్ణయించి పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకుడు ఏర్పుల రాకేష్, బీఎస్పీ గ్రామశాఖ అధ్యక్షుడు మాచర్ల యాదగిరి, ఏర్పుల దామోదర్ పాల్గొన్నారు.

# మాలధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ

### మొక్కు తీర్చుకున్న వీరేశం వీరాభిమాని లింగయ్య...

**కట్టంగూర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర, ఆంజనేయ స్వామి దేవాలయంలో మాల ధారణ చేసిన స్వాములకు సోమవారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం వీరాభిమాని ఈసం లింగయ్య అన్న ప్రసాద



వితరణ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ శాసనసభ్యునిగా వేముల వీరేశం గెలిస్తే తాను శివాలయంలోని మాల ధారణ చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తానని మొక్కుకోగా సోమవారం లింగయ్య తన మొక్కును చెల్లించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, శివ స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు

### ..పోలీసులకు,ఎంపివోకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు

### ...అంతంపేట గ్రామస్తుడు తోరమాటి కోటప్ప

**మర్రిగూడ,2 డిసెంబర్,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామానికి చెందని మాజి సర్పంచ్ మాదగోని శేఖర్‌గౌడ్,మాజి వార్డు మెంబర్లు ఐతరాజు హనుమంతు,దాసరి ఐలయ్యలు తాను నిర్మిస్తున్న ఇంటికి అడ్డుపడుతున్నారని గ్రామానికి చెందిన తోరమాటి కోటప్ప సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ తాతల కాలంనుండి ఉన్న భూమిలో ఇల్లును కట్టుకుంటుంటే మాజి ప్రజా ప్రతినిధులు ఇంటి దగ్గరకు వెళ్లనీయకుండా కడీలునాటి జాలిని అడ్డంగా పెట్టారని వివరించారు. ఇదేంటని ప్రశ్నిస్తే బూతులు తిడుతున్నారని ,లక్ష రూపాయలు ఇస్తే వదిలేస్తామని చెబుతున్నారని తెలిపారు.దిక్కున్నచోట చెప్పుకోమని దౌర్జన్యం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. గత నెల 23న ఇంటికి అడ్డంగా కడీలు నాటే సమయంలో గొడవలు జరిగాయి, 100కు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్‌లో



ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.ఇట్టి విషయంపై మర్రిగూడ మండల ఎంపివోకు కూడా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.పోలీసులు,ఎంపివో పట్టించు కోవడం లేదని ఆరోపించారు.కడీలు నాటి ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు కోటప్ప వెల్లడించారు.

# కస్తూర్బా పాఠశాల సమస్యలను పరిష్కరించాలి

### ...కలెక్టర్‌కి వినతి పత్రం అందజేత

### ..ఎంఎసఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు

**చింతపల్లి,2 డిసెంబర్,ప్రభాతవార్త:** నిరుపేద విద్యార్థుల కోసం చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కస్తూర్బా బాలికల పాఠశాలలో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు ప్రతినిత్యం సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని,వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సోమవారం ఎంఎసఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ దేవరకొండ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాల నిర్మించి దాదాపు 10 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నేటికీ పాఠశాలలో త్రాగునీటి సమస్య,విద్యార్థులు గేమ్స్ ఆడుకోవడానికి క్రీడా సమాగ్రి సరైన పరికరాలు సమకూర్చలేదని,పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేక విద్యార్థినీలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు.రాత్రి సమయంలో విద్యార్థినీలు బిక్కుబిక్కుమంటే కాలం గడపవలసివస్తుందని వారు ఆవేధన వ్యక్తం చేశారు.ప్రతి నిత్యం సరైన మెనే పాటించకపోవడంతో విద్యార్థులు సరైన భోజనం చేయలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నెలకు సోప్స్ ,కాస్మోటిక్ బిల్లులు అందకపోవడంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో



అర్థంకాని పరిస్థితి హాస్టల్లో నెలకొన్నదని విద్యార్థులు ఆ సంఘం నాయకులకు, కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందవలసిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేసిన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.విద్యార్థులకు మెనూ ప్రకారం సరైన భోజనం అందించాలని,విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గణేష్, రాజు కుమార్,శివ, ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్‌లో చందూరు విద్యార్థుల ప్రతిభ

చండూరు రూరల్,2డిసెంబర్,ప్రభాతవార్త:



సన్ పవర్ మార్షల్ ఆర్ట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని బైరామల్ గూడ కెకె గార్డెన్‌లో ఆదివారం జరిగిన 23వ సన్ పవర్ మార్షల్ ఆర్ట్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో చండూరు మండలానికి చెందని విద్యార్థులు ప్రతిభ చాటారు. మండలంలోని గాందీజీ, గీత,కెజిబివి, మరియానికేతన్, కృష్ణవేణి పాఠశాలలకు చెందిన 15మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా, ఆరుగురు గోల్డ్ మెడల్స్ ,9మంది సిల్వర్ మెడల్స్ సాధించినట్లు శిక్షకుడు కారింగు రవి తెలిపారు. ఐతరాజు జశ్వంత్, సంకోజు మణిదీప్,కారింగు మోక్షలక్ష్మి,కారింగు అభిరామ్, జన ఓమ్, కావలి శశాంక్ గోల్డ్ మెడల్స్ సాధించాగా, కారింగు అనురూప్, సంకోజు సాయి ప్రణయ్,నక్కపోతు శృతి, దోమలపల్లి వైష్ణవి,దోమలపల్లి క్రిష్,యశ్వంత్,భీమనపల్లి వీణ సిల్వర్ మెడల్స్ సాధించారని తెలిపారు.ఈ పోటీల్లో గెలుపొందినవారికి మాజి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు మెమోంటోలు అందించి అభినందించారు.అనంతరం పోటీల నిర్వాహకుడు ,టాస్మా ఇండియా తెలంగాణ ప్రసిడెంట్ చందర్‌రావును వారు అభినందించారు. పతకాలు సాధించిన విద్యార్థులను,కరాటే మాస్టర్ కారింగు రవిని ఆయా పాఠశాలల యాజమాన్యాలు ఘనంగా సన్మానించారు.

# గురుకుల విద్యా వ్యవస్థ కుప్పకూలింది

### గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా పలు గురుకుల పాఠశాలలను సందర్శించిన బిఆర్ఎస్వి నాయకులు

**దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 02:** రాష్ట్రంలో గురుకుల విద్యా వ్యవస్థ కుప్పకూలిందని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వామి యాదవ్, వేముల రాజులు ఆరోపించారు. సోమవారం గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా మండలంలో కొండ భీమనపల్లి పరిధిలో ఉన్న బీసీ బాలుర గురుకుల , మైనార్టీ బాలుర గురుకుల తో పాటు దేవరకొండ పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో సందర్శించి వారు మాట్లాడారు. ఏడాదిగా రాష్ట్రంలో విద్యా , సాంఘిక సంక్షేమ శాఖలకు మంత్రులే లేరని విమర్శించారు. కెసిఆర్ హాయంలో గురుకుల విద్యా వ్యవస్థ ఆదర్శంగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గురుకుల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో గురుకులాలు, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది అన్నారు. 11 నెలలలో 48 మంది విద్యార్థులు మరణించారని అన్నారు. 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చేసుకున్నాయని తెలిపారు. పాలన గాలికొదిలేసిన ముఖ్యమంత్రి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఫుడ్ పాయిజన్ పై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకుల వ్యవస్థ పూర్తిగా నీరు గారి పోయిందన్నారు. కార్పొరేట్ శక్తులతో సీఎం కుమ్మక్కయ్యరని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు బొమ్మనబోయిన నాగార్జున, కట్ట శ్రీను, మిథున్, దేవరకొండ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, యువజన విభాగం పట్టణ అధ్యక్షులు పొట్ట మధు, వింజమూరి వెంకటేష్, గుండాల వెంకట్, జమీర్ బాబా, శ్రీను నాయక్, అభి తదితరులు పాల్గొన్నారు,






# ఎమ్మెల్యే సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కు

మర్రిగూడ,2 డిసెంబర్,ప్రభాతవార్త:

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మర్రిగూడ గ్రామానికి చెందిన గట్టు మాధవి భర్త శ్రీనివాస్‌కు 28వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకాగా, సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్,మాజి సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, మాజి ఎంపిటిసి వెంకటపేట బాలయ్యలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ గ్రామశాఖ అధ్యక్షుడు పొనుగోటి శేఖర్,ఎండి అశ్వక్,ఎడ్ల ముత్తయ్య, ఎలిమినేటి సత్తిరెడ్డి,మేతరి శంకర్,సిలువేరు యాదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలో బంగారు వెండి పతకాలు సాధించిన గీత విద్యార్థులు

చండూరు,2డిసెంబర్,ప్రభాతవార్త:




ఆదివారం ఎల్‌బి నగర్‌లోని కెకె గార్డెన్‌లో నిర్వహించిన సన్‌పవర్ వారి 23వ రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ 2024లో భాగంగా స్థానిక గీతా విద్యాలయం చండూరు నుండి వివిద కేటగిరీలలో 5గురు విద్యార్తులు పాల్గొని బంగారు వెండి పతకాలు సాధించారు.కటాస్ విభాగంలో మోక్షలక్ష్మి(7వ తరగతి),అభిరామ్,మణిదీప్,అనుదీప్(4వ తరగతి) వీరు బంగారు,సాయిప్రణయ్ (4వ తరగతి) వెంటి పతకాలు సాధించారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలోజు నరసింహచారి విద్యార్థులను అభినందించి ,విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలో రాణించి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కారింగు రవి,విద్యార్థుల తల్లిదండ్రుల తల్లిదండ్రులు ,ఉపాద్యాయిని, ఉపాద్యాయులు విద్యార్థుని, విద్యార్థుల పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

చండూరు రూరల్,2డిసెంబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని బంగారుగడ్డ గ్రామంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన చెక్కులు బుడ్డోజు పాడురయ్యకు 12వేల రూపాయలు,ఎండి షకీరాకు 20వేల రూపాయల చెక్కులను అందించినట్లు తెలిపారు.అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక చేయూతగా నిలుస్తుందని, పేదలపాలిట వరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరిగి రాజు, బోయపల్లి రాములు,సుంకరి శివనారి,బొడ్డు ముత్తయ్య, బోయపల్లి సైదులు,బొడ్డు ప్రభాకర్,బి.అంజయ్య,మాదగోని లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 66 మోసాలు చేయడం ప్రజలందరికీ తెలిసి పోయింది

### జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకన్న

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 2** ఆ 6 గ్యారంటీ అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తోదని భారతీయ జనతా పార్టీ యస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మోగులయ్య విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎండ కట్టేందుకు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నియోజకవర్గ వ్యాప్తంగా రెండు రోజుల బైక్ ర్యాలీ నిర్వహిస్తుందని తెలుపుతూ కార్యాచరణ చేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నాలని కోరారు. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ యానాల శంకర్ రెడ్డి,యస్సీ మోర్చ అధికార ప్రతినిధి చినేని జాని, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకురాలు ఐతగోని అనిత , యస్సీ మోర్చ మాజీ జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధుకర్ రెడ్డి, వణం అంజయ్య, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, కొండేటి శ్రీను అన్ని మండలాల



అధ్యక్షులు కొరివి శంకర్, పొట్లపల్లి నర్సింహా, రాచకొండ గోపి, కురెళ్ళ శ్రీను, పల్లపు దుర్గయ్య, పబ్బు వెంకన్న, జిల్లా నాయకులు గర్రె మురళీ, చేవగొని నాగయ్య, తీరిత్రీ నాయకులు నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి బుడిగె సైదులు, పందాల సైదులు, చెన్నగొని రాములు ఓబ్ర మోర్చ జిల్లా కార్యదర్శి బండమిది శ్రీకాంత్, నరేష్, పనస ఉపేందర్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పేద వైద్య విద్యార్థుల చదువులకు మంత్రి కోమటిరెడ్డి అండ

*చిట్యాల రూరల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త :*

చిట్యాల మండలానికి చెందిన పలువురు పేద వైద్య విద్యార్థులకు రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అండగా నిలిచారు. వైద్య విద్య పూర్తయ్యే వరకు ఫీజు చెల్లించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన గుండె యుగేందర్, వెలిమినేడు గ్రామానికి చెందిన అంతటి శశిప్రకాష్, గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన రుద్రారపు కావేరి వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ లో ఇటీవల సీట్లు పొందారు. ఈముగ్గురు పేద కుటుంబా నికి చెందిన వారు కావడంతో ఫీజు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి సోమవారం వారిని హైద్రాబాద్ లోని తన నివాసానికి పిలిపించుకుని మాట్లాడారు. ఆవిద్యార్థులు నీట్ లో సాధించిన ర్యాంకులు, సీటు పొందిన కళాశాలల వివరాలు, ప్రతియేటా కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీంతో ఒక్కో విద్యార్థి ఏడాదికి రూ.65వేల చొప్పున ఫీజు చెల్లించాలని మంత్రికి తెలిపారు. దీంతో వెంటనే మంత్రి స్పందించి కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులు చదువుతున్న ఆయా వైద్య కళాశాలల ఖాతాల్లోకి మొదటి సంవత్సరం ఫీజులను చెల్లించారు. ఎంబీబీఎస్ కోర్సు పూర్తయ్యే వరకు ఏటా ఇదే



తరహా ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. బాగా చదువుకొని భవిష్యత్తు లో వైద్యులుగా పేదలకు సేవ చేయాలని ఆయన విద్యార్థులను ఆశీర్వ దించారు. తమలాంటి ఎందరో పేద విద్యార్థుల చదువులకు అండగా నిలబడుతున్న మంత్రికి విద్యార్థులు, కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బండ గిరిజ అంజయ్య, ఉరుమడ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు సైదులు, గుడిపాటి శివసాయి వెంకటవరప్రసాద్, రుద్రారపు మల్లేష్, నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారికి కుంకుమపువ్వుతో అష్టోత్తరం



*నార్కట్‌పల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

కార్తీక మాసం ముగింపు సందర్భంగా గత నెల రోజులుగా మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న కార్తీక మాసోత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం అమావాస్య సందర్భంగా ఆలయంలో ఉదయం స్వామి వారికి పంచామృతా భిషేకములు, అర్చనలు, సప్తతహారతులు నిర్వహించారు. సాయంకాలం ఆకాశదపాన్ని అవనతం చేశారు.కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా శ్రీమహాలక్ష్మి దేవికి కుంకుమ పువ్వుతో అభిషేకం,అష్టోత్తరం నిర్వహించారు. అనంతరం సువాసినులు కుంకుమపువ్వు, సెంటులను తమ సింధూరంగా ధరించారు.గత నెల రోజులుగా నిష్ఠతో కార్తీక మాసోత్సవాలను నిర్వహించుకోవడంతో మార్గదర్శకం వహించిన ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి దంపతులకు ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ మంగమ దంపతులు నూతన వస్త్రాలు, పాదరక్షలు,గొడుగు, స్వయంపాకం మరియు వెండీదీంతో దీపదానం చేశారు.ధర్మకర్తలు జెరిపోతుల పద్మ, కర్నాటి రమాదేవి, గారదాసు వెంకన్న, మహిళా భక్తులు వడ్డెగోని నాగమణి, పసునూరి పద్మ, రాజపాక సుజాతలు అర్చకులకు నూతన వస్త్రాలు, స్వయంపాకం ఇచ్చి గురువందనం చేశారు.అన్నదాతలు గంపనాగభూషణం కవిత దంపతుల దాతృత్వంతో అన్నప్రసాద వితరణ నిర్వహించారు.కార్యక్రమంలో ప్రజ్ఞాపురం విజయ సింహ శేఖర్ భజన బృందం ఆధ్వర్యంలో భక్తి పాటలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఆలపించారు.కార్యక్రమాలలో మహిళలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను కొలుచుకున్నారు.

# డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములు కావాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

దేశవ్యాప్తంగా సామాజిక సమస్యగా ముందుకు వచ్చిన డ్రగ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ అన్నారు.సోమవారం ఆయన కార్యాలయంలో ఎంజియులో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు.అనేక దుష్పరిణామాలకు మూలం డ్రగ్స్ అని ఇప్పటికే అనేక నివేదికలు హెచ్చరిస్తున్న తరుణంలో కళాశాలలో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.ఇటీవలి టిఎస్‌నాబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్స్ మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరిస్తూ ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.పోస్టర్ ఆవిష్కరణ కార యృరకమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఆకుల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి, ప్రోగ్రాం అధికారులు డా॥నీలకంఠం శేఖర్, వీరస్వామి, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.






# పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్

*నకిరేకల్ ప్రభాత వార్త డిసెంబర్ 2*



చందంపల్లి గ్రామంలో అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ నూకల రఘు నందన్ రెడ్డి మరియు అయ్యప్ప స్వాములు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి అభిషేకాల పూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించు కున్న దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నామిరెడ్డి కృష్ణారెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు వంట పాక నక్షత్ యూత్ కాంగ్రెస్ నాయకులు చెనగాని రాజశేఖర్ గౌడ్ సాయి పరుశు రాం శ్రీనివాస్ రెడ్డి సురేష్ హర్షవర్ధన్ పవన్ సాయి పాల్గొన్నారు

# చందం పల్లిలో వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ





**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 2** నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామంలో శివాలయంలో శ్రీశ్రీ శ్రీ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని సోమవారం నాడు వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పన్నాలగుడంలోని పెద్ద చెరువు పక్కన గల అయ్యప్ప దేవాలయంలో నుండి విగ్రహాన్ని తీసుకొని ఊరేగింపుగా నకరికల్లు పురవీధుల నుండి నగర సంకీర్తనలతో కోలాటాలు భజనలు నృత్యాలు చేస్తూ అయ్యప్ప స్వామి గీతాలను ఆలపిస్తూ స్వామి వారిని ఊరేగింపుగా చందంపల్లి గ్రామంలోని పడిపూజ చేసే శివాలయంలో తీసుకు వెళ్లారు అనంతరం మహా పడిపూజ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి మాలదరణ స్వాములచే ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు అభిషేకాలు అంగపూజ అష్టోత్తర శతనామావళి తంజావృతాభిషేకాలు స్వామివారికి అభిషేకాలు చేశారు మరియు ప్రత్యేక ఆకర్షణగా స్వామి వారికి పడి ముట్టించడం జరిగినది అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చందం పల్లి అయ్యప్ప స్వాములు గాదగోని శంకర్ స్వామి మాధగోని సంతోష్ స్వామి గాదగోని మహేష్ స్వామి గాధగోని సాయికుమార్ స్వామి మాధగోని మహేష్ స్వామి మాధగోని విజయకుమార్ స్వామి చెర్రబోయిన రామస్వామి నారగోని సంతోష్ స్వామి కలమర వెంకటస్వామి గాధగోని గణేష్ స్వామి రూపని అంజయ్య స్వామి అబ్బ గోని సందీప్ స్వామి గురు స్వాములు గోపిశెట్టి గిరి స్వామి వెంక రెడ్డి స్వామి లక్ష్మీకాంత స్వామి శ్రీనివాస్ రెడ్డి స్వామి సంజీవరెడ్డి స్వామి దయాకర్ స్వామి కిరణ్ స్వామి మరియు రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ దైద రవీందర్ గ్రామస్తులు బంధుమిత్రులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆమోదించిన ప్రజా పాలన విజయోత్సవాల అధికారిక లోగోను అన్ని ప్రింట్, డిజిటల్ ప్లాట్ఫామ్స్ లో ఉపయోగించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 2సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ప్రజా పాలనపై సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన "తెలంగాణ రైజింగ్ నంబర్ వన్" లోగోను అన్నిచోట్ల, అందరికీ బాగా కనిపించే విధంగా ప్రదర్శించా లన్నారు. అన్నీ ప్రభుత్వ కార్యాలయాలలో, ఛాంబర్లలో నెంబర్ వన్ లోగో స్టాండీస్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 9 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని చెప్పారు .ఆయా శాఖల వారిగా గత సంవత్సర కాలంలో సాధించిన అభివృద్ధిపై విజయ గాథలను రూపొందించి సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని, పోస్టర్లు, కరపత్రాల రూపంలో ప్రచారం చేయాలని చెప్పారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న ప్రజా విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, మండల స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రజలను ,అధికారులను భాగస్వామ్యం చేస్తూ విజయోత్సవాలు ఘనంగా నిర్వ హించాల్సిందిగా ఆమె ఆదేశించారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ 1న ఆదివారం పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని, అంతేకాక 2 కె రన్ లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 3న పట్టణ ప్రాంతా లలో స్థానిక సంస్థల కార్యాలయాలను విద్యుదీ కరించడం ,నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో ఎన్జీ కాలేజీ నుండి క్లాక్ టవర్ వరకు 2కే రన్ నిర్వహణ,



మిర్యాలగూడ మున్సి పాలిటీలో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం, దేవరకొండ మున్సిపాలిటీలో మెప్మా ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అలాగే నకిరేకల్ మున్సిపల్ పరిధిలో కోటి 50 లక్షల రూపాయల విలువచేసే ఇందిరా మహిళ చెక్కుల పంపిణీ ఉంటుందని, చండూరు లో 40 లక్షలు, హాలియా మున్సిపాలిటీలో30 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరాలు నిర్వహించాలని, సేఫ్టీ కిట్లను పంపిణీ చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 4న అటవీ శాఖ ద్వారా పార్కుల్లోకి ఉచిత ప్రవేశ సౌకర్యాన్ని కల్పించాలని, మొక్కలు నాటడం ,ర్యాలీల నిర్వహణ చేయాలని ఆదేశించారు. అలాగే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు పెద్దపల్లిలో నియామక పత్రాలను అందజేసేందుకు అభ్యర్థులను సమీకరించాలని అన్నారు. డిసెంబర్ 5న డిఆర్డిఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ, వడ్డీ లేని రుణాలు కింద చెక్కుల పంపిణీ చేపట్టాలని, మహిళా శక్తి పథకంపై అవగాహన కార్యక్రమాలను నిర్వ హించాలని, నల్గొండ ఐటిఐ ప్రారంభం నిర్వ హించాలని ఆదేశించారు. డిసెంబర్ 6న వై టి పి ఎస్ ప్రారంభం ఉంటుందని, డిసెంబర్ 7న పోలీసు ,అగ్నిమాపక శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని ,డిసెంబర్ 8న ఐటీఐ టవర్ విద్యుదీకరణ చేపట్టాలని చెప్పారు. డిసెంబర్ 9న హైదరాబాదులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ప్రజా పాలన ముగింపు కార్యక్రమానికి సంసిద్ధం కావాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్ ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, తదితరులు హాజరయ్యారు.



# నల్లగొండ

# అనుమతులు లేని ఇటుక బట్టీలను తొలగించాలి

...కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు



**చింతపల్లి,2డిసెంబర్,ప్రభాతవార్త:**మండలంలోని నసర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామానికి సమీపంలో ఉన్న సుమారు 200 ఎకరాల్లో ఇటుకబట్టీలు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని సోమవారం గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఇటుకబట్టీలలో ప్రభుత్వ భూడా ఉందని తెలిపారు.బట్టీల నుండి వెలువడే పొగ ద్వారా వృద్ధులు, చిన్న పిల్లలకు, గర్భిణిలకు శ్వాసకోశ సంబంధ అనారోగ్య సమస్యలు ఏర్పాడుతున్నా యన్నారు. గ్రామానికి సమీపంలో ఉన్న ఇటుకబట్టీలు తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. మైనింగ్, రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులు వచ్చి అక్రమ ఇటుక బట్టీలను సీజ్ చేసినా, ఇటుక బట్టీల నిర్వాహకులు మళ్లి ఇటుక బట్టీలను తిరిగి యథావిధిగా కార్య కలాపాలను కొనసాగిస్తున్నారని ఆరోపించారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో కోడిదల శ్రీను, శివ,శ్రీను,గిరి,నల్ల శ్రీకాంత్,నల్ల ఆంజనేయులు, నల్ల కాశయ్య,నల్ల వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో సీఎం క్రీడా కప్ పోటీలు



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 2** ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా ఈనెల 7, 8 తేదీలలో గ్రామాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, హెడ్మాస్టర్, సీనియర్ ఆటగాడు కమిటీలో సభ్యులుగా ఉంటారని , అనంతరం మండల స్థాయికి వచ్చిన క్రీడాకారులతో ఈ నెల 10 నుండి 12 వరకు మండల స్థాయిలో సి ఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలు ప్రత్యేక అధికారి అధ్యక్షతన, ఎంపీడీవో కన్వీనర్ గా, తహసిల్దార్, ఎంఈఓ, స్కూల్ గేమ్ ఫెడరేషన్ తరఫున ఒకరు సభ్యులుగా ఉంటారని చెప్పారు. మండల స్థాయి క్రీడా పోటీల అనంతరం జిల్లా స్థాయిలో ఈ నెల 16 నుండి 21 వరకు 5 రోజులపాటు సీఎం క్రీడా కప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని,జిల్లా కమిటీ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ,ఎస్పీ వైస్ చైర్మన్ గా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కోవైస్ చైర్మన్ గా ఉంటారని, స్పెషల్ ఆఫీసర్, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, డిఈఓ, జిఎం ఇండస్ట్రీస్, మున్సిపల్ కమిషనర్, ఎస్జీఎఫ్ డిస్టిక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, డిపిఆర్ఓ, సీఈవో, డి ఐ ఓ ఆధ్వర్యంలో ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు. అన్ని స్థాయిలో క్రీడలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రత్యేకించి పోటీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి క్రీడాకారులను ప్రోత్సహించాలని ముఖ్యంగా 2028 లో నిర్వహించనున్న ఒలింపిక్స్ లో రాష్ట్రం నుండి మెడల్స్ సాధించే దిశగా క్రీడాకారులను తయారు చేయాలని ఆమె ఆదేశించారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,జిల్లా నూతన స్పోర్ట్స్ అధికారి నర్సిరెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు

# మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

*దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 02:*



మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సోమవారం పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమములో పాల్గొని మాట్లాడారు. సమాజంలో పురుషులకు దీటుగా అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసి మహిళలకు అన్యాయం చేసిందని విమర్శించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళ శక్తి పథకాల ద్వారా రూ. 140 కోట్ల విలువగల చెక్కులనులబ్ధిదారులకుఅందజేశారు.ఈ ార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 2** సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమె ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ అనవసరంగా కాలయాపన చేయకుండా ఫిర్యాదు దారులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా ఫిర్యాదులు పరిష్కరించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె పునరుద్ధరించారు. కాగా ఈ సోమవారం (66) మంది పిర్యాదుదారులు వారి ఫిర్యాదును సమర్పించారు. ఎప్పటిలాగే ఈ సోమవారం సైతం వ్యక్తిగత ఫిర్యాదులు ఎక్కువగా



వచ్చాయి. అందులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు, భూములకు సంబం ధించిన అంశాలు ,తదితర ఫిర్యాదులు ఉన్నాయి. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ అమరెందర్,స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు

# ఒపెన్ టెన్త్, ఇంటర్ స్పాట్ అడిష్మన్లు

**పెద్దవూర, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ ఒపెన్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్‌లో అడ్మిషన్లు పొందేందుకు ప్రభుత్వం డిసెంబరు 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందకు అవకాశం కల్పించినట్లు పెద్దవూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి రాము ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి అడ్మిషన్ కోసం టీసీ, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం రెండు పాస్‌పోటోలు, ఇంటర్మీడియట్ కోసం ఎస్ఎస్‌సీ మెమో, టీసీ, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ పోటోలు అవసరమని, ఇతర వివరాలకు అసిస్టెంట్ కోఆర్డినేటర్ కె.కృష్ణయ్య సెల్ నెంబర్: 9949271393ని సంప్రదించగలరని తెలిపారు.

# కెజిబివిలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు ధరఖాస్తుల ఆహ్వానం

*తిరుమలగిరి(సాగర్),2డిసెంబర్,ప్రభాతవార్త:*


కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న హింది సిఆర్‌టి (కాంట్రాక్ట్ రెసిడెన్సియల్ టీచర్),పిఈటి ఉద్యోగాలకు అతిథి ఉపాధ్యాయులుగా పని చేసేందుకు మహిళా అభ్యర్థులు ధరఖాస్తు చేసు కోవాలని పాఠశాల ఎస్‌వో ఎం.కవిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి మాత్రమే విధులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు రెండు రోజుల్లో ధరఖాస్తులను కెజిబివిలో సమర్పించాలని వారు కోరారు.

# ఘనంగా నర్సింగ్ కళాశాల, ట్రాన్స్ జెండర్ క్లినిక్ ప్రారంభం

**భువనగిరి రూరల్ డిసెంబర్ 2 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సోమవారం ఆరోగ్య దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా లో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, పారా మెడికల్ కాలేజీ ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించే కార్యక్రమాన్ని యాదాద్రి భువనగిరి పట్టణంలోని పగిడిపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డి సి పి రాజేష్ చంద్ర, కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుతమైన కార్యక్రమం పేదవారికి మేలు చేసే విధంగా చిత్త శుద్ధితో ముఖ్యమంత్రి మెడికల్ కళాశాలలు మంజూరు చేశారని, వైద్యం కోసం గొప్ప కార్యక్రమాలు ప్రజలకు ఆరోగ్యమైన చికిత్స పొందేలా సహాయం అవుతుందని అన్నారు. ఇది సంతోషకరమైన విషయమని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుకొని నత శిఖరాలకు చేరుకోవాలని నర్సింగ్ విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ లో జాయిన్ అయిన 60 మంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రభుత్వం విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లడుతూ ఆరోగ్య శాఖలో 7,774 పోస్టులు భర్తీ చేశారన్నారు. ప్రజాపాలన దినోత్సవం వేడుకల్లో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఉత్సవాలను చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు 28 పారమెడికల్ కాలేజీలు, 16 నర్సింగ్ కాలేజీలు, 32 ట్రాన్స్ జెండర్ క్లినిక్ లు ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారన్నారు. అనారోగ్యంతో ఎవరు అప్పుల పాలు కావద్దని, ప్రభుత్వం అందించే వైద్యం పై నమ్మకం పెంచడం ప్రభుత్వ లక్ష్యయమన్నారు. పేద వారికోసం 10లక్షలు ఆరోగ్యశ్రీ ని పెంచారు. యాదాద్రి మెడికల్ కాలేజీలో 50 సీట్లు నర్సింగ్ కాలేజీకి 60 సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన ట్రాన్స్ జెండర్ క్లినిక్ ను ప్రారంభించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లోస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామానుజ రెడ్డి జిల్లా వైద్య అధికారి మనోహర్, ఫ్యాకల్టీ సిబ్బంది, ప్రజా నిధులు నర్సింగ్ విద్యార్థులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త



## విద్యార్థుల బాగోగులు తెలుసుకోవటనికి వెళితే అడ్డుకుంటారా సిగ్గు చేటు :తుంగ బాలు

**ప్రభాతవార్త బొమ్మలరామారం :**

విద్యార్థుల బాగోగులు తెలుసుకోవటానికి వెళితే అడ్డుకుంటారా అని ప్రశ్నించారు రాష్ట్ర టి అర్ ఎస్ వి ఉపదేశ్లు తుంగ బాలు అన్నారు గత కొద్దీ రోజుల క్రితం గురుకుల పాఠశాలలో విద్యార్థులు నాసిరకం భోజనం కలిసితా నీరు త్రాగి అవస్థలు పడ్డ కారణంతో రాష్ట్ర టీ అర్ ఎస్ వి పిలుపు మేరకు సోమవారం మండలంలోని చీకటిమామిడి లో వున్నా గురుకుల పాఠశాల్లో విద్యార్థుల బాగోగులు తెలుసుకోవటం ని వస్తే అడ్డుకుంటారా అని ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది అని విద్యార్థుల తల్లి దండ్రులు రేవంత్ రెడ్డి కి బుద్ది చెప్తారని హెచ్చరించారు 11నెలలుగా ఈ ప్రభుత్వం విద్యార్థుల ఉంటున్న వసతి గృహాలు భోజనం త్రాగు నీరు విషయంలో నిర్లక్ష్యం గా వుంది అని విద్యార్థుల బాగోగులు చూసే సమయం ఈ ప్రభుత్వం నికి లేదు అని అన్నారు మమల్ని అడ్డుకున్నారు అంటేనే తెలుస్తుంది విద్యార్థులు ఎంత అవస్థలు పడుతున్నారో తెలుసుతుంది అన్నారు ఇకనైనా ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వాయిస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు.... ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలగొని వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బాల నరసింహ విద్యార్థి భాగం అధ్యక్షులు దీరావత్ బాల్ సింగ్ నాయక్ యూత్ బాగా అధ్యక్షులు బీరప్ప సర్పంచులు నవీన్ గౌడ్ యూత్ జనరల్ సెక్రెటరీ రాజు యాదవ్ బిఆర్ఎస్వి నాయకులు రాజ్ కుమార్ బిఆర్ఎస్ నాయకులు జూపల్లి భరత్ పాల్గొన్నారు.



## ప్రజావాణి సమస్యలకు పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి డిసెంబరు 2 ప్రభాతవార్త:**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరిత గతిన పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 64 దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 39, జిల్లా పంచాయతీ అధికారి 10, శిశు సంక్షేమ 5, విద్యాశాఖ 2, జిల్లా గ్రామీణ అభివృద్ధి 2 , ఇఇ ఇరిగేషన్,, వైద్య ఆరోగ్య మున్సిపాలిటీ, దేవాదాయ శాఖ, ఫుడ్ ఇన్ స్పెక్టర్ ,పోలీస్ నుండి ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి జగన్మోహన్ ప్రసాద్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మానులకు సహకరించాలి

**బీబీనగర్ డిసెంబర్ 2, ప్రభాతవార్త:**

జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను భాగంగా కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం సోమవారం మొదలుకొని 15వ తేదీ వరకు 14 రోజులపాటు ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మండలంలోని కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా ప్రోగ్రాం అధికారి, ఎన్ వి బి డి సి పి, ఎన్ ఎల్ ఈ పి అధికారి డాక్టర్ సాయి శోభా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృషి వ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది తమ ఇంటి వద్దకు వచ్చినప్పుడు వివరాలను తెలపాలని కోరారు. కుష్టి వ్యాధి నిర్మూలన ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, దీనిలో భాగంగానే ఇంటింటి సర్వే నిర్వహించి కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మందులను పంపిణీ చేసి వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తుందని అన్నారు. వైద్యాధికారి జి.ఆర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బందికి సహకరించి శరీరం పైన ఎటువంటి మచ్చలు ఉన్న సమాచారం అందించి కుష్టి వ్యాధి నిర్మూలనకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ ప్రవీణ్, హెచ్ఎస్ అరుణబాయి, నర్సింహ్మా, ఆరోగ్య కార్యకర్త విజయశ్రీ, ఆశా కార్యకర్తలు సరిత, బాలమణి తదితరులు పాల్గొన్నారు



## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**భువనగిరి,డిసెంబర్ 1 ప్రభాతవార్త :**

ఆదివారం నుంచి 9 తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని స్థానిక శాసన సభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డిసిపీ రాజేష్ చంద్ర, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి ప్రారంభించారు. 104 మంది వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది రక్తదానం చేశారు. జిల్లా జె ఏ సి చైర్మన్ ఉపేందర్ రెడ్డి, జగన్మోహన్ ప్రసాద్, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహారెడ్డి వైస్ చైర్మన్ దిద్ది బాలాజీ ,తెలంగాణ, గెజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి ఖదీర్ మహమ్మద్, యూనియన్ కార్యదర్శి శ్రీకాంత్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శశికాంత్, పంచాయతీ కార్యవర్గ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, చైతన్య కృష్ణ , రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సంఘం ప్రతినిధులు సద్దివెంకటే రెడ్డి , షేక్ అమిద్ పాషా ,జంపాల అంజయ్య, రాం బాయ్ ,కవిత ,లావణ్య ,ఉపేందర్ రావు ఉద్యోగులు సంఘ నాయకులు రక్త దానం శిబిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ సిబ్బంది విధుల పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే :కుంభం

**భువనగిరి రూరల్ డిసెంబర్ 2 ప్రభాతవార్త :**

సాంఘిక సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతులు కల్పించాలని, విధులపై నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం భువనగిరి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ ను ఆర్డీవో కృష్ణారెడ్డి తో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న అన్ని సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవాలని, విద్యతోపాటు నాణ్యమైన భోజనం వసతి ప్రభుత్వం కల్పించిందని సద్వినియోగం చేసుకోవాలని, తల్లి తండ్రులు గర్వపడే విధంగా అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం హాస్టల్ లో టాయిలెట్స్ ను వంట గదిని పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. హాస్టల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మున్సిపల్ చైర్మన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పట్టణంలో కదం తొక్కిన ఎర్ర దళం

### భారీ ర్యాలీ పదర్శన

*మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలో సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నాయకత్వంలోసిపిఎం జిల్లా 21వ బహిరంగ మహాసభ సందర్భంగా స్థానిక హనుమాన్‌పేట చౌరస్తా నుండి ఎన్ఎస్‌పి క్యాంపు బహిరంగ ప్రదేశం వరకు సిపిఎం పార్టీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డప్పు కళాకారుల ప్రదర్శనతో అటపాటల మధ్య ర్యాలీ నిర్వహించారు.జిల్లా నలుమూలల నుండి అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ ర్యాలీలో సిపిఎం ొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్రకమిటిసభ్యులు సీతారాములు, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి




సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుతుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బీకార్ మల్లేష్, జిల్లా కమిటి సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు అంజాద్, రవినాయక్, సిపిఎం టూటౌన్ సహాయకార్యదర్శి అయూబ్, శశిధర్‌రెడ్డి, జగదీష్‌చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి,వీరాచారి, వాడపల్లి రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, ఖమ్మంపాటి శంకర్, కుర్రా సైదానాయక్, నాయకులు రొండి శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.

# సంఘం డైరీ అనుమతులను వెంటనే రద్దు చేయాలి

**స్థానికుల రాస్తారోకో**

**-కాలుష్యం వెదజల్లుతున్న ఈటీపిప్లాంట్‌ను తొలగించాలి**

**-కోదాడ-జడ్చర్ల హైవేపై భారీగా నిలిచిన వాహనాలు**

*మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ సమీపంలో ఉన్న సంగం డైరీ అనుమతులనువెంటనే రద్దు చేయాలని సోమవారం స్థానికులు పెద్దఎత్తున కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారిపై బైఠాయించి ప్లేకార్డులు చేతబూని రాస్తారోకో నిర్వహించారు. శ్రీనివాస్‌నగర్ తాజా మాజీ ఎంపిటిసి ఇస్లావత్ సుజాతబాలునాయక్, మచ్చా వెంకన్నల అధ్వర్యంలో శ్రీనివాస్‌నగర్, సామ్యతండా, తుంగపహాడ్, దుబ్బతండా, దీరావత్‌తండాకు చెందిన ప్రజులు పెద్ద ఎత్తున డైరీ ఎదుటకు చేరుకొని ఫ్యాక్టరీఎత్తివేయాలంటూ నినాదాలు చేశారు. ఉద్యోగులు లోనికి వెళ్లకుండా గేట్లు వేసి అడ్డుకున్నారు. స్థానిక సామ్యతండా వద్ద సంగం డైరీ(ఈటీపిప్లాంట్) ఏర్పాటను నిరసిస్తూ నినాదాలు చేశారు. దీంతో రహదారికిరువైపులా సుమారు 4 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించిపోయింది. భారీ ఎత్తున వాహనాలునిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయమై ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమీప ప్రజలకు,ఫిర్యాదుదారులకు ఎలాంటి సమాచారం



ఇవ్వకుండానే గుట్టుచప్పుడుగా అధికారులతో తనిఖీలు నిర్వహించి అధికారులు తమకు అనుకూలంగారిపోర్టులు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించారన్నారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన పరిశ్రమ వారు ఒకరికిఉపాధి కల్పించలేదని అగ్రహం వ్యక్తం చేశారు. కాలుష్య నియంత్రణ మండలి తక్షణమే స్పందించి డైరీ అనుమతులనువెంటనే రద్దు చేయాలని కోరారు. మిర్యాలగూడ రూరల్ పోలీసులు అక్కడికి చేరుకొని స్థానికులకు నచ్చజెప్పి శాంతియుతంగా నిరసన విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి, మచ్చ వెంకన్న, సురేష్, వెంకట్‌రెడ్డి, అంజనేయులు, శేఖర్‌రెడ్డి, బలరాంనాయక్, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# పరిహారం ఇవ్వండి..పనులు సత్వరమే పూర్తి చేయండి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు సాగు నీటి రంగానికి ప్రాధాన్యతనిస్తుందని, అందులో భాగంగానే ప్రాజెక్టులకు అవసరమై నభూసేకరణ బాధితులకు పరిహారం అందించి పనులను సకాలంలో పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)అన్నారు. సోమవారం దామరచర్ల మండలం కొండ్రపోలు-కేశ్వాపురం ఎత్తిపోల పథకాల పనులను సంబంధితశాఖ అధికారులు, రైతులుగ్రామస్తులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనుల పురోగతిని అడిగి తలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూప్రాజెక్ట్ పనులు ప్రారంభించి మూడేళ్లు అయినప్పటికీ ఇప్పటి వరకు వాటిని పూర్తి చేయకపోవడంతో పాటు, భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించకపోవడం పట్ల అగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ పనులను ఏడాది లోగా పూర్తి చేయాలని,బిల్లుల చెల్లింపు విషయంలో ఇబ్బందులు ఉంటే



తమ దృష్టికి తీసుకరావాలన్నారు. అవసరమైతే సంబంధిత మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కాంానికికృషి చేస్తామన్నారు. ప్రాజెక్ట్ పురోగతిపై పూర్తి వివరాలను తమకు సమర్పించాలన్నారు. అయన వెంట రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్,కౌన్సిలర్ రవినాయక్, నాయకులున్నారు.

## వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేసిన ఎంఈఓ వెంకటమ్మ

*మాడుగులపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :*

మాడుగులపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన వజ్రోత్సవాలలో భాగంగా మొదటిరోజు మండల స్థాయిలో సోమవారం మాడుగులపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతుల విద్యార్థులకు " రెన్యువబుల్ ఎనర్జీ సోర్స్" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు మండల విద్యాధికారి వెంకటమ్మ బహుమతులను ప్రధానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆగా మోత్కూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, జడ్పీహెచ్ఎస్ ఇందుగుల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, కొండ ింది శ్రీనివాసరెడ్డి, సిఆర్‌పిలు, ఎల్‌డిఏ, తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాలపై కళాజాత ప్రదర్శన.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై సాంస్కృతి సారథుల ఆధ్వర్యంలో సోమవారం కళా ప్రదర్శన నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు నీలాయిగూడెం గ్రామంలో నిర్వహించిన ఈ కళాజాత కార్యక్రమంలో కళాసారథులు కత్తుల శంకర్, నాగిళ్ల కొండల్, బచ్చలకూరి శ్రీనివాస్, బందెల మల్లిక, రేవూరి ప్రతాపల ఆధ్వర్యంలోని కళాబృందాలు సంక్షేమ పథకాలపై ఆటపాటలతో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కోడి రెక్క రాజేందర్, ఆదాస్ శ్రీనివాస్, గ్రామస్తులు అనుముల వెంకట్ రెడ్డి, పోల గాని సైదులు గౌడ్ తదితరులున్నారు.






## ఎయిడ్స్ రహిత సమాజం కొరకు కృషి చేద్దాం

*మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త*




ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఎయిడ్స్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తతో కూడిన అవగాహనే ఎయిడ్స్‌నిరోధక మార్గమని డాక్టర్ జాడి రాజు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో సోమవారం హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ యువత ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రాణంతకమైనా ఎయిడ్స్‌కు నివారణఒక్కటే మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు జి.స్వామి, ఈ మధుకర్ తదితరులుపాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కోచ్‌గా రామకృష్ణ

*మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



ఈనెల 4 నుండి 7 వరకు ముంబాయితానేలో జరిగే బాలబాలికల యెనెక్స్ సన్ రైజ్ 3వ మినీ నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ అండర్ 11 జట్టు కోచ్‌గా నల్లగొండ జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణ ఎంపికైనట్లు పేర్కొన్నారు. జాతీయస్థాయిలో తెలంగాణ టీమ్ విజయానికి క్రీడాకారులను సన్నద్ధం చేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన బ్యాడ్మింటన్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ స్టేట్ సెక్రటరీ పుల్లెల గోపిచంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి: మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

✓ తెలంగాణ రాష్ట్ర ఖో-ఖో జట్టు కెప్టెన్ నూకల వైశాలిని సోమవారం



మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) తన క్యాంపు కార్యాలయంలో అభినందించి ఘనంగా సన్మానించారు. గత ఈనెల 2 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్‌లోని అలీమడ్‌లో జరిగిన జాతీయ క్రీడల్లో రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైశాలి తమ మిర్యాలగూడనియోజకవర్గం దామరచర్లకు చెందిన బాలిక కావడం గర్వకారణమని, ప్రతిభతో జాతీయస్థాయి క్రీడాకారిణిగా ఎదగాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న వారికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. వైశాలి తండ్రి జిల్లా ఖోఖో కోచ్ నాగేశ్వర్‌రావును అభినందించారు. ఏవర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నర్సింహ్మారెడ్డిలున్నారు.

## కేజీబీవీలో అతిధి ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలి

*మాడుగులపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:*

మాడుగులపల్లి మండలం (శ్రీనివాస్ నగర్, మిర్యాలగూడ) లోఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బోటని సబ్జెక్టు బోధించుటకు సంబంధిత సబ్జెక్టులో పీజీ, బీఈడీ అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు (పిజిసిఆర్టీ ) టీచర్ ఉద్యోగానికి డిసెంబర్ 4 సాయంత్రం 4 గంటల లోపు నేరుగా దరఖాస్తులను అందచేయాలని,అభ్యర్థులను మెరిట్ ఆధారంగా ఎంపిక ఉంటుందని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కే సునీత తెలిపారు.

# శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో ముగిసిన కార్తీక మాస పూజలు

సూర్యాపేట డిసెంబర్ 02 (ప్రభాతవార్త):
జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్ లో గల అతి పురాతనమైన శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని గత నెల రోజులుగా జరుగుతున్న పూజలు సోమవారం పోలీ స్వర్గంతో ముగిశాయి. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. దేవాలయంలో నంది వాహనంపై శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి దేవాలయం చుట్టూ 21 ప్రదక్షణలు నిర్వహించారు. గత 30 రోజులుగా పూజలు అందుకున్న ఆకాశ దీపానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పరిసమాప్తి చేశారు. సోమవారం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుండి



పోటెత్తారు. ఈ కార్యక్రమంలో దేవాలయం సహాయ అర్చకులు వలివేటి సాగర్ శర్మ, సిబ్బంది సతీష్, శివ స్వాములు, అయ్యన్న సైదులు, సాయి రెడ్డి, మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..




## నిరసన తెలిపిన మండల సమైక్య ఉద్యోగులు

తిరుమలగిరి డిసెంబర్ 2 ప్రభాతవార్త:
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని భోజన విరామ సమయంలో మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర లో సమగ్ర శిక్షణ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని అప్పటిదాకా మినిమం టైం స్కేలు ఇవ్వాలని, వరంగల్ మీటింగ్ లో తెలంగాణ ముఖ్యమంత్రి ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు టీ తాగిలోపు మా సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. కావున వారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గొడుగు సోమేశ్వర్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొరెళ్ల వెంకన్న, కోశాధికారి రాధార సోమేశ్, ఉపాధ్యక్షులు పెరుమళ్ళ రాజీవ్, మహిళా అధ్యక్షులు వాణి గౌరవ అధ్యక్షులు కొల్లూరు సత్యనారాయణ చింతకుంట్ల నరేష్ పులిగిల్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనపై సాంస్కృతిక సారధి కళాయాత్ర

తుంగతుర్తి. డిసెంబర్2. ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్.సమాచారపౌర సంబంధాల శాఖ వారి పర్యవేక్షణతో సోమవారం మండల పరిధిలోని కాశి తండా.జొన్నలగడ్డ తండా. బోడబండ గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ ఈర్ల సైదులు ఆధ్వర్యంలో కళారూపాల ద్వారా ప్రజలకుఅవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.రైతులకు రైతు రుణమాఫీ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్.2 00యూనిట్లు ఉచిత కరెంటు. ఇందిరమ్మ ఇండ్లు. యువతకు ఉద్యో గాలు. స్వయం సహాయ సంఘాలకు నిధులు ఎన్నో రకాల అభివృద్ధి పథకా లు తెలంగాణ రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి పథకాలను సాంస్కృతిక సారధి కళారూపాల ద్వారా ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కళాకారులు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్.వెన్నెల నాగరాజు.ఉదయ్. పాక ఉపేందర్.మేడిపల్లి వేణు.దప్పు శంకర్.మద్దిరాల మంజుల. సిరిపాంగి రాధా. మల్లెపాక శిరీష. పాల్గొన్నారు

## ఇథానాల్ కంపెనీని ఎత్తివేయాలి

ఎం. డేవిడ్ కుమార్, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి

.మోతె... డిసెంబర్ 2, ప్రభాత వార్త.
.ఆహార ధాన్యాలతో ఉత్పత్తి చేసే ఇథనాల్ కంపెనీ నీ ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ జరపకుండా దాని దుష్ఫలితాలను ప్రజలకు వివరించకుండా మండలము లోని రావిపహాడ్ గ్రామంలో నిర్మాణం చేపట్టడం ను సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ అన్నారు. ఆహార ధాన్యాల ద్వారా ఇథనాల్ ఉత్పత్తి చేసే విధానాన్ని మానుకొని ఇతర ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. ఆహార ధాన్యాలను ఉపయోగించడం వలన భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడి పేదలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇథనాల్ ఉత్పత్తికి ప్రధానంగా నీరు కూడా అవసరం ఉంటది. దీనికి పాలేరు జలాలను వాడటం వలన మంచినీరు కొరత, పంటల సాగుకు సాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. భూగర్భ జలాలను పెద్ద పెద్ద మోటార్ల ద్వారా ఈ కంపెనీ వాడుకుంటే ఈ ప్రాంత రైతాంగం, ప్రజలు బోరులపై



ఆధారపడి పంటలు పండించే పరిస్థితిని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ , ఎఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి, అరుణోదయ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్ర ఉమేష్, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ గ్రామ కార్యదర్శి పడపంగి ముత్తయ్య, శాంతమ్మ, బాలాజీ, రావి పహాడ్ గ్రామ నాయకులు ఎర్రబోయిన లింగయ్య, కొత్తపల్లి ఉప్పలయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఈరయ్య, ఎల్లయ్య, ఎర్రబోయిన ఎంకన్న, వీరాచారి, దండగల వెంకన్న, పాల్గొన్నారు.

## విద్యార్థికి మృతికి కారణమైన వార్డెన్ ను సస్పెండ్ చేయాలి

తిరుమలగిరి డిసెంబర్ 2 ప్రభాతవార్త.
ఆదివారం జరిగిన ఘటన దృష్ట్యా సాంఘిక సంక్షేమ శాఖ గిరిజన విద్యార్థి అనంతగిరి మండలం సొంత బావుల పొలాల పనులుతీసుకెళ్లి చాకిరికి ఇద్దరు విద్యార్థులను తిరుమలేష్ మృతుని కారకులైన వార్డెన్ నిర్లక్ష్యం ధోరణి, జిల్లా అధికారి నిర్లక్ష్యం వహించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు ప్రభుత్వమే అతని కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని మృతుని కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## నూతన ఇసుక విధానం అమలు.

తిరుమలగిరి డిసెంబర్ 2 ప్రభాతవార్త.
తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఉన్న మన ఇసుక వాహనం సాండ్ టాక్సీ పతకం పై ట్రాక్టర్ల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,వారు దిగువ చూపిన ఆధారములతో తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని తాసిల్దార్ హరి ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. ఇసుక నిర్వహణ సొసైటీ, సూర్యాపేట పేరున రు 20,000/ దీదీ తీయాలి ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పపర్స్ యజమాని బ్యాంకు అకౌంట్ ఆధార్ కార్డు ఇన్సూరెన్స్ పేపర్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ సమర్పించాలని ఆయన తెలిపారు. మొదటగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి పేర్లను క్రమ సంఖ్య ప్రకారం రికార్డు చేయబడును ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోకూడదని ఆయన అన్నారు.

## పోలీసు వృత్తి చాలా బాధ్యతయుతమైనది సీఐ శ్రీనివాస్

మద్దిరాల /డిసెంబర్ 2: ప్రభాత వార్త:
పోలీసుల వృత్తిచాలా బాధ్యతాయుతమైనదని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు సోమవారం 2024 బ్యాచ్ కి చెందిన ఐదుగురు కానిస్టేబుళ్లు



ఇద్దరు మహిళ కానిస్టేబుళ్లు నూతనంగా విధుల్లో చేరారు ఈ సందర్భంగా ఉన్నత అధికారుల ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ మంచి పేరును సంపాదించాలని బాధ్యతలు నిర్వహించే క్రమంలో తమ సహకారం కచ్చితంగా ఉంటుందని కానిస్టేబుల్ లకు సలహాలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై వీరన్న పోలీస్ సిబ్బంది మల్లయ్య శ్రీనివాస్ మహిళ కానిస్టేబుల్ లు ఉన్నారు

## అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ కమ్యూనిటి హాల్ కు విద్యుత్ పరికరాలు అందజేత

తుంగతుర్తి.డిసెంబర్ 2 . ప్రభాతవార్త
మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఉన్న ఎస్సీ కమిటీ హాల్ కి అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యుత్ పరికరాలు సోమవారం అందజేశారు. ఈ మేరకు ఫౌండేషన్ అధ్యక్షులు అండం వెంకట్ రెడ్డి ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు అవసరమైన 35 వేల రూపాయలు విలువచేసే విద్యుత్ పరికరాలు ఫ్యాన్ లు, ట్యూబ్ లైట్ లు మరియు విద్యుత్ పరికరాలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక ఫీది కాలానికి సంబంధించిన సభ్యులు అండెం ఫౌండేషన్ అధ్యక్షుడు అడెం వెంకట్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ ప్రసాద్, మాజీ సర్పంచ్ ఆనూక్. రాయుడు, యేసు, సతీష్, రాములు, వెంకన్న, ఆంధ్రయ్యా , పోతురాజు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయునికి సన్మానం

మద్దిరాల/ డిసెంబర్ 2: ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రమేష్ సార్ కు ఇటీవల ప్రకటించిన జూనియర్ లెక్చరర్ గా ఉన్నత ఉద్యోగం సాధించడంతో వారిని మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులువారికి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు వడ్డానం మధుసూదన్, మాజీ ఉపసర్పంచ్ మల్లాల నరసయ్య, పాఠశాల మాజీ చైర్మన్ బిఎస్ ముదిరాజు, భూతం వీరమల్లు, మల్యాల రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు



# పేద విద్యార్థులకు అన్నదానం

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 2 ప్రభాతవార్త
హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోగల జిప్సి అనాధ శరణాలయంలో దివంగత బంగారు హేమంత్‌కుమార్ జ్ఞాపకార్థం సోమవారం పేద అనాధ విద్యార్ధులకు ఆయన తల్లిదండ్రులు బంగారు రవికుమార్, పద్మజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బంగారు రవికుమార్, పద్మజలు మాట్లాడు తూ పేద విద్యార్థులకు చనిపోయిన తమ కుమారుడు హేమంత్‌కుమార్ పేరిట అన్నదానం ద్వారా పేద విద్యార్థులకు భోజనం పెట్టి వారి ఆకలి తీర్చడం అదృష్టం గా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో బంగారు రమేష్‌బాబు శైలజ దంపతులు, జి.వి.శ్రీనివాస్ పద్మజ దంపతులు, మాశెట్టి కృష్ణయ్య, గుండా రాంప్రసాద్, నర్సిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి బొద్దు రమేష్‌బాబు. అనాధ ఆశ్రమ నిర్వాహకులు భూక్య ధన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.



# అందరికీ విద్యా వైద్యం అందించడమే జై భీమ్ లక్ష్యం

తుర్కపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

అందరికీ విద్యా, వైద్యం అందించడమే జై భీమ్ లక్ష్యమని గ్రామ సంఘం అధ్యక్షుడు మాసపాక మహేష్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం నాగాయపల్లి గ్రామంలో జై భీమ్ సేవా సంఘం తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు మందాల స్వామి ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి విద్యా, వైద్యం, ఆర్థికపరంగా ఎదగాలని గ్రామంలో పొదుపు లు చేసుకుంటూ చిట్టీలు నడిపిస్తున్నామని సుమారు మొత్తం 16 లక్షల 50వేల రూపాయలు సంఘంలో ఉన్నాయని అన్నారు. మండలంలో మాదాపురం ,పల్లెపహాడ్, ములకలపల్లి ,వెంకటాపూర్, కొండాపూర్ ,చిన్న లక్ష్మాపూర్ గ్రామాల్లో సంఘాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ



అధ్యక్షుడు మాసపాక కుమార్, మాసపాక లక్ష్మి, మాజీ అధ్యక్షుడు మాసపాక ఎల్లేష్ , వెంకటేష్ ,రవి, విజయ్ ,నాగేష్ ,నర్సింలు, మధు, ఎల్లం ,హర్షిత, సౌజన్య పాల్గొన్నారు

# ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

ఆలేరు ,డిసెంబర్ 2 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు మండల పరిధిలోని గుండ్ల గూడెం గ్రామ శివారులో కనకదుర్గ ఫీల్ రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య , పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ బీ ఆర్ ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, గుండ్ల గూడెం మాజీ సర్పంచ్ ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ



వైస్ చైర్మన్ గాదపాక నాగరాజు, చెక్కిల శ్రీనివాస్ గౌడ్, పంతం కృష్ణ ,పిఏసిఎస్ డైరెక్టర్ బీసా కృష్ణంరాజు, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ ,మాడిశెట్టి హేమెంధర్, నాయకులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి దివ్య మహా పడిపూజ కార్యక్రమానికి భక్తులు తరలి రావాలి

మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్

2ఈనెల 4వ తేదీన హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని భాస్కరుని రఘునాథ రాజ గురుస్వామి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన ఉదయం నుండి అయ్యప్ప స్వామి నూతన విగ్రహం, ఊరేగింపు,ఎదుర్కోలు, పంబా అరటు సాయంత్రం అయ్యప్ప స్వామి మహా దివ్య పడిపూజ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ దివ్య మహా పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన తోర్పునూరి రాములు ఇటీవల మృతి చెందాడు. ఈ విషయంపై నాటి పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాములు మృతికి దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆ కుటుంబానికి సానుభూతి, సంతాపం తెలిపారు. తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.72 వేల నగదును ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల దశరథ, పోలోజు శ్రీనివాస్‌చారి, పోలోజు రాజు, పంతంగి సోమరాజు, బొల్లోజు విశ్వనాధాచారి, కట్ట కృష్ణ, పల్చం రవి, ఎరుకల రమేష్, చింతకింది పాపయ్య, నరేష్, రమేష్, నామని నర్సింహా, వెంకటేశం, విజయ్, ఎండి.లాయక్ అలీ, ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, సింగిరికొండ శ్రీను, ఎండి.బర్హాన్, ఎం.వెంకటేశం, బడుగు సంతోష , గోశిక రవి, చింతల సాయిలు, జహంగీర్ బాబా, దోర్నాల శ్రీరాములు తదితరులున్నారు.



# ప్రజా పాలన ప్రజా సంగీత నాటకం. విజయవంతం చేయాలి.

సూర్యాపేట డిసెంబర్ 02 ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లోభాగంగా మంగళవారం సాయంత్రం 4:00 గం టలకు కలెక్టరేట్లోని సమావేశ మం దిరంలో ప్రజాప్రభుత్వం పిలి చింది నృత్య నాటక కార్యక్రమాలు ఏ. నాగరాజు బృందం వారిచే నిర్వహిస్తారు. కావున ప్రజ లందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు చెప్పిన బల్ల యాదేశ్

రాజాపేట డిసెంబర్ 2 ప్రభాతవార్త



రైతు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించి రైతుల కుటుంబాల్లో సంతోషం నెలకొల్పినందుకు యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్ నేత సోమవారం ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి నివాస గృహంలో నేరుగా కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా శుభాకాంక్షలు చెప్పారు

# నర్సాపురం పాడి రైతు కుటుంబానికి మదర్ డైరీ సాయం

రాజాపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త

రాజాపేట మండలం నర్సాపురం గ్రామానికి చెందిన నర్సాపురం పాలసొసైటీకి చెందిన పాడి రైతు పేరాల గణేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా సోమవారం రాజపేట ఎం. సి. సి. చైర్మన్ మాధవరపు శేఖర్ మదర్ డైరీ నుంచి మంజూరైన పదివేల రూపాయల నగదును గణేష్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, పాడి రైతులు ఎమ్మ ఎల్లయ్య, దుబ్బాసి అంబేద్కర్, యల్మ రామచంద్రన్, గద్దశేఖర్, పేరాల వెంకటేశం, ఎల్లంల సంజీవరెడ్డి, ఎమ్మా భాస్కర్, లక్ష్మణ్, శ్రీను డైరీ సూపర్వైజర్ డి. రాములు, సిబ్బంది లింగాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు




# రఘునాథపురంలో అన్నదాన కార్యక్రమం

రాజాపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో బిజ్జాల శివయ్య అంజమ్మల జ్ఞాపకార్థం వారి కువ ార్తెలు అల్లుండ్లు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహి ంచా ం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం భ వనం వద్ద అమావాస్యసందర్భంగారఘు నాథపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ది లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా గ్రామస్తులు పాల్గొన్నారు. రఘునాథపురం ఆర్యవైశ్యులు అన్నదాన సేవా కార్యక్రమం లో పాల్గొన్నారు.

# రాజపేటలో హరే రామ నామ జప యజ్ఞం

రాజాపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త



రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీశ్రీశ్రీ యతీవర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా సోమవారం రాజపేట శాఖ అధ్యక్షులు నంగున వారు రాజు ఆధ్వర్యంలో చలి వేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో హరే రామ నామ సంకీర్త న జరిగింది. ప్రసాద దాతలు రాజాపేటకు చెందిన దాచేపల్లి శ్రీనివాసులు స్వరూప దంపతులు కుమార్తె వైభవి పుట్టినరోజు సందర్భంగా ప్రసాదం అందజేశారు. దాతలకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు తదితరులున్నారు.

# పాఠశాలలు, గురుకులాలు పూర్తిగా నిర్లక్ష్యయానికి గురవుతున్నాయి

తుర్కపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు గురుకుల పాఠశాలలు పూర్తి నిర్లక్ష్యానికి గురవుతున్నాయని బీ ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగబాలు అన్నారు. సోమవారం తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాల్లోని గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో దాదాపు 50 మంది విద్యార్థులు చనిపోవడం కాంగ్రెస్ పార్టీ చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులకు కనీసం నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించలేని పాలన




కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు ర్యకల రమేష్, పెద్ద తండా మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్, నాయకులు గులాని వెంకటేష్, జూకంటి శ్రీకాంత్, బాల్ సింగ్, భాస్కర్ నాయక్ ,నిఖిల్, బాలు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రిని కలిసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి

ఆలేరు డిసెంబర్ 2 ప్రభాతవార్త

ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి సోమవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమ ంత్రి ఎనుముల రేవంత్ రె డ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం పాల ్గొన్నారు



# విజేతలుగా మారాలంటే సాధన పట్టుదల అవసరం

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త,డిసెంబర్ 2*

విద్యార్థులు చదువులో పోటీ పరీక్షల్లో విజేతలుగా మారాలంటే సాధన పట్టుదల అవసరమని మోటివేషనల్ స్పీకర్ ఎలగందుల ఉపేందర్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని ఎండిఆర్ స్కూల్ లో సోమవారం ఆయన పాల్గొని విద్యార్థులకు ఒత్తిడిని ఎలా అధిగమించి విజేతలుగా ఎలా మారాలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞాపకశక్తి కి అవసరమయ్యే అనేక విషయాలను చక్కగా వివరించారు. విద్యార్థులు కష్టపడి చదవడం కాకుండా ఇష్టపడి చదవాలని కోరారు. ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్టులోని విషయాలను బట్టి పట్టడం కాకుండా విషయాన్ని, సమాచారాన్ని అర్థం చేసుకొని చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. చదివిన విషయాలు మరిచిపోకుండా మతిమరపును ఎలా అదిగమించలో ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు చాలా చక్కగా వివరించడం జరిగింది. టెక్నాలజీ ని




ఎలా ఉపయోగించాలి దాని వలన మనకు ఉన్న లాభ నష్టాల గురించి తెలియజేశారు. సెల్ ఫోన్ విని యోగం తో వి ద్యార్థులకు కలిగే నష్టాలను ఉదాహరణలతో తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.భూపాల్ రెడ్డి, తి. వీ నర్సిరెడ్డి, జు. భగత్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

*నేరేడుచర్ల డిసెంబర్ 2 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని నేరడుచర్ల తాహసిల్దార్ సురగి సైదులు ఉన్నారు, ఆయన సోమవారం సాయంత్రం నేరేడుచర్ల లోని గిరిజన బాలుర వసతి గృహంలో విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థులు సక్రమంగా వెతినభ్యసించి ఉన్నత



శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ చందులాల్ తదితరులు పాల్గొన్నారు

## ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

*గరిడేపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త*

:మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై సోమవారం విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. గడ్డిపల్లి లోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ గట్టిపల్లి లోని పురవీధులలో తిరుగుతూ ల ప్లకార్డులు, స్లోగన్లు ఇచ్చుకుంటూ ప్రజలలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ ఇప్పటికి అనేక గ్రామాలలో హెచ్ఐవి ఎయిడ్స్



పట్ల అవగాహన లేదని రూపుమాపటం అవగాహనతోనే సాధ్యమని పేర్కొన్నారు కార్యక్రమంలో పాఠశాలలోని అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకుల అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

*మఠంపల్లి డిసెంబర్ 02 ప్రభాతవార్త:*



మఠంపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేసిన మన్యం శ్రీనివాస్ రెడ్డి అవినీతిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ మాజీ జెడ్పిటిసి సింగారపు అరుణ సైదులు మఠంపల్లి మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పరిపాలన చేసిన టిఆర్ఎస్ నాయకులు మండలంలో అరాచక పాలన కొనసాగించారని నాయకుల పై ప్రజలపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేశారని అవినీతి పాలన కొనసాగించారని వారన్నారు. మఠంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీకి చెందిన వాటర్ ట్యాంకర్ ను నాలుగు సంవత్సరాలుగా ఒక పరిశ్రమలో లీజు కుదుర్చుకొని గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ భర్త ఆరోగ్య రెడ్డి, అప్పటి కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ముగ్గురు డబ్బులను సమాన వాటాలుగా పంచుకున్నారన్నారు ఐదు సంవత్సరాల తన పదవీకాలంలో 90 లక్షలు గ్రామ పంచాయతీ సొమ్మును కాజేశాడన్నారు దానిపై విచారణ నడుస్తోందని అన్నారు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బచ్చలకూరి బాబు మా లోతు సక్రు నాయక్ మూడవత్ కొండ నాయక్ మల్లికంటి బుచ్చయ్య లూర్దుమ్మ రెడ్డి అంతోన్ రెడ్డి పిచ్చిరెడ్డి ఎల్లారెడ్డి కృపానందం రాయలు శౌరి గోపయ్య వెంకటేశ్వర్లు ఏసమల్ల రాములు మోడెలింగయ్య రవీందర్ నాయక్ వల్లపు దాసు హనుమంతు నిజాం అప్పారావు కరీం దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

## పోలీసులు బాధ్యతతో పనిచేయాలి

*గరిడేపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త :*



ప్రతి ఒక పోలీస్ బాధ్యతతో పనిచేయాలని గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ కోరారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో సోమవారం నూతనంగా విధుల్లో చేరిన 8 మంది పోలీస్ సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. పోలీసులు ప్రజల రక్షణ కోసం నిరంతరం పాటుపడాలని ప్రజల సంరక్షణ ధ్యేయంగా బాధ్యతతో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేస్తూ విధి నిర్వహణలో మంచి పేరు సంపాదించాలన్నారు పోలీసు వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనదని అటువంటి పోలీసు వృత్తిలో ఎంపికైనందుకు గర్వించాలన్నారు. 2024 బ్యాచ్కు చెందిన ఐదుగురు కానిస్టేబుల్ ముగ్గురు మహిళ కానిస్టేబుల్ మొత్తం ఎనిమిది మంది గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో బాధ్యతలు తీసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు పోలీసులు తమ బాధ్యతలను నిర్వహించే క్రమంలో తమ సహకారం ఉంటుందని ఎస్ఐ నరేష్ తెలిపారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. డిసెంబర్02 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసంహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు సోమవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు డిసెంబర్ 2 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామివారి సోమవారం సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, హార తులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరి గాయి. అన్న ప్రసాద వితరణ దాత వేడి పాల కోటిరెడ్డి సులోచన దంపతులను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండా రెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఓరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, గోవిందరెడ్డి, చందర్‌రావు, వున్నూరు వెంకటేశ్వర్లు, కాకునూరు భాస్కర్‌రెడ్డి, చాగంరెడ్డి గోవిందరెడ్డి, నాగేళ్ల సత్యనారాయణరెడ్డి, వెంకటరాంరెడ్డితోపాటు ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటీల సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా కమిటి సభ్యులుగా వట్టెపు సైదులు

**- అన్ని గ్రామాల నాయకుల హర్షం, అభినందనలు**

*మేళ్లచెరువు డిసెంబర్ 2 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన మేళ్లచెర వులో సోమవారం జరిగిన సిపిఎం సమావేశంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యునిగా బాధ్యతలు చేపట్టిన వట్టెపు సైదులును అన్ని గ్రా మాల నాయకులు, కార్యకర్తలు అభినందించారు. హర్షం వ్యక్తం చేశారు. చిన్ననాటి నుంచి సైదులు విదా ర్థి ఉద్యమాలలో, తదుపరి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఉద్యమాలలో చాలా సంవత్సరాల నుంచి ఉమ్మడి మేళ్లచెరువు మండల సిపిఎం కార్యదర్శిగా, మండల ప్రజలకు, ముఖ్యంగా నిరుపేదలందరికీ అనేక రకాల సేవలందిస్తున్న సైదులును ప్రతి ఒక ్కరు అభినందించారు. జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ సిబ్బందికి రక్త పరీక్షలు

*నేరేడుచర్ల డిసెంబర్ 2 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన విజయోత్సవాలకార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం స్థానిక ప్రైవేట్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో రక్త పరీక్ష లు చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కౌన్సిలర్ లు కొణతం వెంకట రెడ్డి , తాళ్ళూరి సాయిరాం, మేనేజర్ యాకూబ్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, వార్డు అధికారులు, ఆర్ పి లు శ్రీ విజయ ల్యాబ్స్ శ్రీ వెంకటేశ్వర డయాజ్ఞస్టిక్స్ శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోం శ్రీ గంగోత్రి హాస్పిటల్. అమ్మ హాస్పిటల్స్ ఇండియన్ డయాజ్ఞస్టిక్స్ శ్రీ సాయి ల్యాబ్స్ శ్రీ యోగిత డయాజ్ఞస్టిక్స్ యజమానులు సిబ్బంది పాల్గొన్నారు.



# ట్రిపుల్ఆర్ దక్షిణ భాగంలో మాదిరిగానే ఉత్తర భాగంలో భూ సేకరణ చేపట్టాలి

చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త

ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో భూ సేకరణ అలైన్‌మెంట్‌ని ఔటర్ రింగ్ రోడ్డు నుంచి 40 కి.మీల వరకు తీసుకుంటున్నారని, కానీ ఉత్తర భాగంలో మాత్రం ఔటర్ నుంచి కేవలం 28 కి.మీలు తీసుకోవడం సరికాదని, దక్షిణ భాగంలో మాదిరిగానే భూ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ట్రిపుల్ఆర్ భూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు బూర్గు కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ భూ సేకరణ చట్టం 2013 ప్రకారం భూ సేకరణలో కోల్పోతున్న భూ నిర్వాసితులకు 80 శాతం రైతుల నుండి అంగీకార పత్రం తీసుకోవాలి. భూ నిర్వాసిత రైతులతో కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్‌లు రైతులతో సంప్రదించి న్యాయం చేయాల్సింది పోయి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. మూడు పంటలు పండే పచ్చని పొలాలు, మున్సిపాలిటీలో హెచ్ఎండిఏ వెంచర్‌లోని ప్లాట్లకు బహిరంగ మార్కెట్ విలువ పరిహారం చెల్లించాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు స్పందించి రైతులకు న్యాయం చేయాలని



కోరారు. ధర్నా జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న సిఐ మన్మథకుమార్, ఎస్ఐ యాదగిరి తన పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ధర్నా చేస్తున్న రైతులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాల వెంకటేశం, దబ్బటి రాములు, చీరిక సంజీవరెడి , ట్రిపుల్ ఆర్‌లో ప్లాట్లు కోల్పోతున్న యజమానులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా సోమవారం కంచర్లకుంట్ల వెంకటరెడ్డి-రమాదేవి, కుమారుడు రాంరెడ్డి, మౌనల దంపతులు 26వ మెట్టు వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిధానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహా, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు,



బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.

# ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటే సహించేది లేదు

చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలని మాలలు చూస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ మాలలు ఎన్ని కుట్రలు చేసినా వివేక్ వెంకటస్వామి లాంటి వాళ్లు ఎన్ని రూ.కోట్లు ఖర్చు చేసి సభలను నిర్వహించినా వర్గీకరణ ఆగదన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ కాలం మాదిగ, మాదిగ ఉప కులాలకు జరుగుతున్న అన్యాయంపై ధర్మబద్ధమైన వాటా కోసం అనేక పోరాటాలు చేశామన్నారు. మందకృష్ణ మాదిగను విమర్శించే స్థాయి మాల నాయకులకు లేదన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ రామచంద్రం, బోయ దేవేందర్,



ఊదరి వెంకటేష్ మహాజన్, అల్లాపురం కృష్ణయ్య, బక్క శ్రీనాథ్, గుడ్డేటి యాదయ్య, బండమీది మల్లేశం, బద్రి లింగయ్య, ఊదరి శ్యాంసుందర్, ఆరట్ల లింగస్వామి, కట్టెల లింగస్వామి, తూర్పుంటి రవి, సుక్క అర్జున్, ఊదరి నర్సింహా, బొమ్మ మల్లేశం, బోదుల నరేష్, ఎర్ర పెంటయ్య, గ్యార సుధాకర్, ఎర్ర శంకర్, బోయ గణేష్, సి.శ్రీనివాస్, బద్రి బాలరాజు తదితరులున్నారు.

# బయో డిజిల్ కాలుష్యాన్ని అరికట్టాలని పరిశ్రమ యాజమాన్యంకు వినతి

సంస్థాన్‌నారాయణపురం డిసెంబర్, 2 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురంలోని బయో డిజిల్ పరిశ్రమ మూలంగా ఈ ప్రాంత ప్రజలు దుర్వాసన, వాంతులు, విరోచనాలు, దగ్గు తదితర వింత రోగాలకు గురౌతున్నారని, తక్షణం కాలుష్యంను అరికట్టాలని కోరుతూ నారాయణపురం పట్టణ సిపిఐ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పరిశ్రమ యజమానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఏడాది పరి శ్రమ నుంచి కాలుష్యం వస్తుందని, కాలుష్యాన్ని తగ్గించి పరిశ్రమను కొనసాగించాలని కోరామన్నారు. కానీ అందుకు చర్యలు తీసుకోకపోవడంతో పాటు కాలుష్యం రోజు రోజుకు పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. వెంటనే ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు బచ్చనగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, సూరపల్లి జనార్ధన్, గద్దం యాదగిరి, రమేష్, యాదయ్య తదితరులున్నారు.

# డ్రైనేజి కాలువను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలి

చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త

చౌటుప్పల్ సర్వీసు రోడ్డులో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ డ్రైనేజి నిర్మాణం చేపట్టాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం పట్టణంలో నిర్మిస్తున్న డ్రైనేజి కాలువ పనులను హైవే అథారిటీ టీమెన్స్ చౌదరి, ప్రాజెక్టు మేనేజర్ సంజీవలతో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పనులను చేపట్టాలన్నారు. నాగులకుంట సుందరీకరణ పనులను పర్యవేక్షించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, ఇరిగేషన్ డిఇ రాజవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహగౌడ్, బండమీది మల్లేశం, మొగుదాల రమేష్‌గౌడ , వీరమల్ల సత్తయ్యగౌడ్






# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం గర్దాసు శ్రీను-వాని దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాధం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుధీర్, బొడ్డు శ్రీను, కదారి నర్సింహా, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహ, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్ తదితరులున్నారు.

# భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చౌటుప్పల్, డిసెంబర్, 2 ప్రభాతవార్త



భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ఐఎన్‌టియుసి నిరంతరం పాటుపడుతుందని ఆ సంఘం జాతీయ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎర్రగాని నాగన్నగౌడ్ అన్నారు. స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో సోమవారం జరిగిన ఐఎన్‌టియుసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని భవన నిర్మాణ రంగ కార్మికులను సంఘటితం చేసి వారి సమస్యలను పరిష్కరించేలా ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించి భవన నిర్మాణ రంగ కార్మికులచే సభ్యత్వం నమోదును ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచంద్రం, నియోజకవర్గ అధ్యక్షులు ఎస్‌కె.బడేసాబ్, చామకూర రాజయ్య, లగ్గోని వెంకటేశం, చామట్ల శ్రీనివాస్, చెక్క నర్సింహా తదితరులున్నారు.

# స్థాయి మరిచి విమర్శిస్తే ఊరుకోం

ప్రభాతవార్త సుబేదారి:

కాజీపేట అభివృద్ధిలో వినయ్ అన్న పాత్ర కీలకం ఏనాడు ఉద్యమం చేయని వారు కూడా మాట్లాడుతున్నారు వందలసార్లు గల్లీ నుంచి ఢిల్లీ దాకా అధికారులను కలిశాం పదుల సంఖ్యలో మారిన జీఎంలను కలిశాం కాజీపేట అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేశాం విశ్వసనీయత లేని వాళ్ళు కూడా రాజకీయాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది రాజకీయ పబ్బం గడుపుకోవడానికి, మెప్పు పొందుకోవడానికి విమర్శిస్తే ఖబడ్దార్ కాజీపేట కేంద్రంగా... కోచ్ ఫ్యాక్టరీ ఉద్యమంలో జరిగిన అఖిల పక్షం ఏ ఉద్యమంలో న్యాయం రాజేందర్ రెడ్డి పాల్గొనలేదు కాజీపేట అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తాం, ఉద్యమిస్తాం... ప్రెస్ మీట్ లో నాయకులు నార్లగిరి రమేష్, డివిజన్ అధ్యక్షులు పొలదుగుల శివకుమార్, రంజిత్ కుమార్, అర్బన్ నాయకుడు సిరిమల్ల దశరథం, మండల సుబ్బు, అయ్యాల దానం, తదితరులు పాల్గొన్నారు

# హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం: గూడూరు నారాయణరెడ్డి

*బీబీనగర్ డిసెంబర్ 2, ప్రభాతవార్త:*

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం మండలంలోని పడమటి సోమారం గ్రామంలో బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ తీరుపై అన్ని వర్గాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయని అన్నారు. కెసిఆర్ సర్కార్ పాలనలో చూసిన నియంతృత్వం అవినీతి వైఫల్యాలను కాంగ్రెస్ పాలనలో చూస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలను సంఘటితం చేసి ఉద్యమ కార్యచరణతో ముందుకు సాగాలని పార్టీ నాయకులను కోరారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ముసికే సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బోయపల్లి గోపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పసులాది రామచందర్, ఉపాధ్యక్షులు పాదం గణేష్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి ఐలయ్య, మాజీ ఎంపిటిసి పాదం శ్రీశైలం, విజయ భాస్కర్ రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న మల్లేష్ కి ఆర్థిక సహాయం

*ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 2 ప్రభాత వార్త :*

తాము ఉన్నామంటూ ఆపదలో ఉన్న బత్తిని మల్లేష్ గౌడ్ కి గౌడ సంఘం నాయకులు అండగా నిలిచి ధైర్యం చెప్పారు. ఆత్మకూరు ఎం మండల కేంద్రానికి చెందిన బత్తిని మల్లేష్ గౌడ్ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయన కుటుంబ స్థితిగతులను తెలుసుకున్న గౌడ సంఘం నాయకులు సోమవారం ఆయనని పరామర్శించి 23,000/ వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని గౌడ సంఘ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు పంజాల.నర్సయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు బీసు.చందర్ గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు రంగ. సత్యనారాయణ గౌడ్,గడ్డం దశరథ గౌడ్,నాయకులు నాతి రాజు గౌడ్, పోతగాని.మల్లేశం గౌడ్, రంగ.స్వామి గౌడ్, చెరుకు.మల్లేష్ గౌడ్,నాతి.బాలరాజు గౌడ్,చేరుకు.విష్ణు గౌడ్, రంగ.శేఖర్ గౌడ్,మాద.సత్తయ్య గౌడ్ , బుసిగంపల.శివ నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే సమ్మె తప్పదు

### కలెక్టర్ కార్యాలయంలో నిరసన, వినతి

*భువనగిరి రూరల్ డిసెంబర్ 2 ప్రభాతవార్త:*

భువనగిరి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య, సెక్యూరిటి గార్డ్స్ కార్మికులకు 3 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ఆలస్యం చేస్తే పరిశుద్య పనులను నిలుపుదల చేసి త్వరలో నిరవధిక సమ్మె నిర్వహిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ తెలిపారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని సోమవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిరసన తెలిపారు .అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత రావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ భువనగిరి జిల్లా హాస్పిటల్లో పనిచేస్తున్న మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన 3నెలల జీతాలు ఇవ్వమని అడిగితే సంబంధిత టీ. వి. టీ ఏజెన్సీ యజమాన్యం కార్మికులను వేధింపులకు గురి చేస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వకపోగా ఇచ్చే తక్కువ వేతనాలు 3 నెలలుగా ఇవ్వకుంటే కార్మికుల జీవనం సాగేది ఎలా అని ప్రశ్నించారు. వేతనాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే అందించే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు సులోచన, భారతమ్మ, కృష, నాగరాణి, లలిత, కృష్ణవేణి, లక్ష్మయ్య, విజయలక్ష్మి, మమత, సురేఖ, పద్మ, రేణుక, లక్ష్మి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యాదయ్య.

*మోత్కూర్ డిసెంబర్ 2 ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్ర టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎం యాదయ్యను ఎన్నుకున్నట్లు టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నీలకంఠ పూర్ణ పూర్ణచంద్ర తెలిపారు ఎల్బీ స్టేడియంలో జరిగిన సమావేశంలో ఒలంపిక్ అబ్జర్వర్ పవన్ కుమార్ టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ ఇండియా జనరల్ సెక్రెటరీ మదన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల్లో మోత్కూర్ మండలానికి చెందిన ఎం యాదయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారునా పై నమ్మకంతో రాష్ట్ర అదేక్ష కార్యదర్శి తి. మహేష్, లీ.బ్రమ్మ నందం కు కృతజ్ఞతలు తెలిపారు మోత్కూర్ యాదయ్య ఎంపిక పట్ల లయన్స్ క్లబ్ అదేక్షుడు (యాదాద్రి బోనగిరి జిల్లా )ట్రు:బి. లక్ష్మి నరసింహ రెడ్డి గారు,సెక్రెడ్ హార్ట్ హై స్కూల్ ప్రిన్సిపాల్. ఫాదర్ లీ. తానయ్య,గారు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శి.నాగయ్య గారు,జిల్లా టాగ్ అఫ్ వార్ అసోసియేషన్ మెంబర్స్ క్రీడా సంఘాల మెంబెర్స్, తోటి పాఠశాల ఉపాధ్యాయల బృందం అభినందించారు.




## మంత్రి కోమటిరెడ్డి ని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్.

*మోత్కూర్ డిసెంబర్ 2 ప్రభాతవార్త*

మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా గుండాల మండలం అనంతరం గ్రామానికి చెందిన నూనె ముంతల విమల వెంకటేశ్వర్లను నియమించినందుకు సోమవారం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి, గుండాల సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఏలూరి రాంరెడ్డి,వీరసరపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు



## శ్రీకాంతాచారి వర్ధంతి సభను విజయవంతం చేయండి.

*మోత్కూర్ డిసెంబర్ 2 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో మలిదశ తొలి తెలంగాణ అమరుడు శ్రీకాంత్ ఆచారి 15వ వర్ధంతి సభ ఈ నెల 3న నిర్వహించనున్నట్లు శ్రీకాంతాచారి తల్లిదండ్రులు శంకరమ్మ వెంకటాచారి తెలిపారుఈ సభకు రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పొన్నం ప్రభాకర్, సీతక్క,కొండా సురేఖ,జుపెల్లి కృష్ణా రావు, తుంగతుర్తి ఎంఎలీ మందుల సామేల్, ఉత్తం పద్మ, భువనగిరి ఎంఎలీ కుంభం అనిల్, నకిరేకల్ ఎంఎల్ఎ వేముల వీరేశం, ఆలేరు ఎంఎల్పీ బీర్ల ఐలయ్య తోపాటు జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు

## సీతారాముల కల్యాణ మహోత్సవం

*బీబీనగర్ డిసెంబర్ 2, ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామంలో గల శ్రీ సీతారామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని



ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన దేవస్థాన మాజీ చైర్మన్ గార్లపాటి కృష్ణమూర్తి రత్నమాల పెళ్లిరోజు సందర్భంగా ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు మాజీ జెడ్పీటిసి భాషబోయిన పెంటయ్య, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్, మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, మాజీ సర్పంచులు కడెం లతా రాజేష్ బాబు, శివగళ్ళ ఇస్తారి, మాజీ ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి కె అలివేలు, అయ్యప్ప స్వాములు నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## కొత్త సినిమాకు క్లాప్ కొట్టిన : నిర్మాత రఘువీర్ రెడ్డి

*ప్రభాతవార్త బొమ్మలరామారం డిసెంబర్2:*

త్వరలో తీయబోయే కొత్త సినిమాకు నిర్మాత మాదిరెడ్డి రఘువీర్ రెడ్డి



సోమవారం మండలంలోని రామలింగంపల్లిలో ఉన్న శివాలయంలో ఆయన కొత్త సినిమాకు క్లాప్ కొట్టి ప్రారంభించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రామలింగంపల్లి శివాలయంలో క్లాప్ కొట్టడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నారని అన్నారు ప్రేక్షకులకు ముందుకు వస్తుందని దీవించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఓబీసీ చైర్మన్ నాయకం భాస్కర్ సినిమా డైరెక్టర్ శ్రీకాంత్ హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....

## రోగులకు పండ్లు పంపిణీ

*బీబీనగర్ డిసెంబర్ 2, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి జి.ఆర్ శ్రవణ్ కుమార్, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, మాజీ ఉపసర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి కేతావత్ అలివేలు, ఎంపీ హెచ్ ఈ ఓ ప్రవీణ్, హెచ్ఎస్ అరుణబాయి, ఆరోగ్య కార్యకర్త విజయశ్రీ ఆశ వర్కర్లు సరిత, బాలమణి తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధిలో మండలాన్ని అగ్ర భాగాన నిలుపుతా

**ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే తీరుతాం**

**సంక్రాంతి తర్వాత రైతు భరోసా**

**అభివృద్ధి లో రాజీ పడేది లేదు**

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

*నడిగూడెం, డిసెంబర్ 2, ప్రభాత వార్త.*

మండలంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించినట్లు మండలాన్ని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలుపుతానని రాష్ట్ర భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారము అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కాగిత రామచంద్రపురం లో 20 కోట్లతో నిర్మించే రామచంద్రపురం, బరాకత్ గూడెం వరకు ఆర్ అండ్ బి డబల్ రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. శాంతినగర్ నుండి నడిగూడెం వరకు ఆర్ అండ్ బి డబల్ రోడ్డు నిర్మాణానికి 25 కోట్లు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. రత్నవరం గ్రామంలో 16 కోట్లతో నిర్మించే ఆర్ అండ్ బి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను మంత్రి, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతము ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతానన్నారు. ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలిపారు. కొత్తగా రేషన్ కార్డులు, పింఛన్లు అందజేస్తామన్నారు. అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదన్నారు. ఈ వానాకాలం లో రికార్డు స్థాయిలో వరి ధాన్యము దిగుబడి వచ్చిందని పేర్కొంటూ సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. శంకుస్థాపన చేసిన పనులన్నిటిని వేగవంతంగా పూర్తి చేసేలా కృషి చేస్తానన్నారు. డబల్ రోడ్ల నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయన్నారు. అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఉత్తం పేర్కొన్నారు. ఏ సమస్యలు ఉన్నప్పటికీ తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వము 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతుంది అన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా రైతులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వము ఈ మేరకు నిధులను కేటాయించినట్లు రైతులందరికీ రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందుతుంది అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వము పనిచేస్తూ వారి అభివృద్ధికి పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రిని పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, ఆర్డీవో వేణుమాధవ్, ఏసీ పి నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి, తాసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 10 కోట్ల రూపాయలతో నైపుణ్యాభివృద్ధి**

**శిక్షణా కేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

*మునగాల డిసెంబర్ 2 ప్రభాతవా ర్త*

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని భారీ నీటిపారుదల శాఖ , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో జాతీయ రహదారి వెంట స్థానిక సబ్ స్టేషన్ నందు 10 కోట్ల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేయడం జరిగింది, సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలోని జాతీయ రహదారి వెంట కోట్లరూపాయల ప్రత్యేక నిధులతో ఏర్పాటు చేయనున్న నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం శాశ్వత భవన ఏర్పాటు తో ఈ నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు మెరుగైనటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని వారన్నారు, ఈప్రాంత నిరుద్యోగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు, భవన నిర్మాణాన్ని ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్మాణపనులు చేపట్టిన ఉన్నట్లు చెప్పారు. నాణ్యత ప్రమాణాలతో త్వరితగా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ ఒక సంవత్సర కాలంలోనే నైపుణ్య అభివృద్ధి కేంద్రం భవన నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, అప్పటివరకు అద్దె భవనంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ద్వారా ఈ ప్రాంత నిరుద్యోగులకు వివిధ రకాల విభాగాలలో టైలరింగ్ ,కార్పెంటరి, శిల్పకళ ,భవన నిర్మాణం, ఎలక్ట్రిసిటీ తదితర విభాగాలలో శిక్షణ అందించి వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు , భవన నిర్మాణ పనులను సంవత్సరకాలంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తిచేయాలని ఆమె సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, ఈ కార్యక్రమంలోనైపుణ్య అభివృద్ధి శిక్షణ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ రాజిరెడ్డి,జిల్లా డైరెక్టర్ రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, నాగార్జునసాగర్ ఎడమకాలువ మాజీ చైర్మన్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ,డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, స్థానిక సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే జైపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కాసర్ల శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలక నరేందర్ రెడ్డి, ఉప్పల జానకి రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, వేనేపల్లి వీరబాబు, గరినే. శ్రీధర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# నూతన కానిస్టేబుల్ లకు పోలీస్ స్టేషన్ ల కేటాయింపు.

**విధుల నియామక పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారు.**

**పోలీసు విధులు చాలా ప్రత్యేకమైనవి.**

**ప్రజలకు సేవలు అందించడానికి పోలీసు ఉద్యోగం చక్కని అవకాశం.**

**లక్ష్యాలు, సవాళ్లతో కూడినది పోలీస్ ఉద్యోగం.**

**లక్ష్యం తో పనిచేసి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలి.**

**క్రిమినల్స్ పట్ల కఠినంగా ఉండాలి. ..**

**సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పీ**

*సూర్యాపేట డిసెంబర్ 02 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోలీసు రిక్రూట్మెంట్ నందు ఉద్యోగం పొంది 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని 281 మంది నూతన కానిస్టేబుల్స్ జిల్లా కు వచ్చారు. ఇందులో 197 మంది సివిల్ కానిస్టేబుల్స్, 84 మంది తెళి కానిస్టేబుల్స్ ఉన్నారు. జిల్లాకు వచ్చిన 281 మంది నూతన కానిస్టేబుల్ లకు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారు ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియం నందు జరిగిన సమావేశంలో విధుల నియామక పత్రాలను, పోలీస్ స్టేషన్ నియామక పత్రాలను అందించారు. నియామక పత్రాలు పొందిన నూతన కానిస్టేబుల్ లకు ఎస్పీ గారు శుభాకాంక్షలు తెలిపి విధుల నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. సివిల్ విభాగంలో పురుషులు 129 మంది, మహిళలు 68 మంది, ఏ ఆర్ విభాగంలో పురుషులు 65 మంది, మహిళలు 19 మంది ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో పోలీసు విధులు అనేవి చాలా ప్రత్యేకమైనవి, ఇతర శాఖల విధులతో పోలిస్తే పోలీసు డ్యూటీ క్లిష్టమైనది, సవాళ్లతో, లక్ష్యాలతో కూడినది అన్నారు. విధుల నిర్వర్తించే సమయంలో సమాజం దృష్టి పోలీసు సిబ్బందిపై ఉంటుంది కావున చక్కని యూనిఫాం లో క్రమశిక్షణతో, బాధ్యతగా, ఆదర్శంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని తెలిపినారు. ప్రజలకు సేవలు అందించడానికి పోలీసు ఉద్యోగం మంచి మార్గం అన్నారు. క్రిమినల్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే సాధారణ ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉండాలని ఆదేశించారు. సమస్యలతో బాధితులు పోలీసు స్టేషన్ కు వస్తారు అలాంటి వారికి ధైర్యం, భరోసా కల్పించాలని అన్నారు. మన ప్రవర్తన, మన విధుల వల్ల మన తల్లిదండ్రులకు, పోలీస్ శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి, అందరికీ సమాన సేవలు అందించాలి, బాగా పని చేసే వారికి సమాజంలో గుర్తిపు ఉంటుంది, రివార్డులు అందిస్తాం ఆన్నారు, క్రమశిక్షణ లేకుండా ప్రజలను ఇబ్బందులు పెడితే శాఖాపరమైన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. శిక్షణలో నేర్చుకున్నవి అన్ని గుర్తు పెట్టుకోవాలి, ఎలాంటి విధులైనా నిర్వర్తించే విధంగా మానసిక దృఢత్వంతో, ఆత్మవిశ్వాసంతో ఉండాలి, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవాలి అన్నారు, వత్తిడి లేకుండా పని చేయాలి, విధులతో పాటుగా ఆరోగ్యం కాపాడుకోవాలి అన్నారు. పని చేసే చోట సీనియర్స్ ను గౌరవించాలి, క్షేత్రస్థాయిలో సమస్యలను అధిగమించడం, పరిష్కరించడం నేర్చుకోవాలి, సాంకేతికత బాగా అభివృద్ధి చెందినది సోషల్ మీడియా బాగా ప్రాచుర్యంలో ఉన్నది యూనిఫామ్ లో ఉండి సెల్ఫీ వీడియోలు రీల్స్ లాంటివి సోషల్ మీడియా నందు పెట్టవద్దు అని తెలిపారు. విధుల నిర్వహణలో పురుషులు మహిళలు అందరూ సమానమే, అన్ని విధులు అందరూ నిర్వర్తించాల్సి ఉంటుంది. లక్ష్యంతో పనిచేసి అక్రమ రవాణాను, అసాంఘిక కార్యకలాపాలను నివారించాల్సిన బాధ్యత మీపై ఉన్నది, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా ను అరికట్టడంలో, డ్రగ్స్ నివారించడంలో, సైబర్ మోసాలను నివారించడంలో, మహిళలకు రక్షణ కల్పించడం బాగా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నందు ఆర్మడ్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న విధంగా క్రమశిక్షణతో ఉంటూ విధులు నిర్వర్తించాలి, సమయానికి విధులకు చేరుకోవాలి, ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి గారు, ఏ ఆర్ డిఎస్పి నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఆర్మడ్ ఇన్స్పెక్టర్స్ లు నారాయణ రాజు, నరసింహ, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఎస్ఐలు సురేష్, అశోక్, అన్వర్, నూతన కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ మలిదశ ఉద్యమ సహచరుడి కి కన్నీటి నివాళులర్పించిన ఎమ్మెల్యే మందుల సామేల్

*తుంగతుర్తి, డిసెంబర్ 2 ప్రభాతవార్త*

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు తుంగతుర్తి ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఓరుగంటి సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందగా, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, సుంకరి,జనార్ధన్ తుంగతుర్తి మాజీ సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్రావు, నల్లు రామచంద్రారెడ్డి,దాయం ఝాన్సీ రాజిరెడ్డి, తాటి విజయమ్మ,రిటైర్డ్ ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, తెలంగాణ ఉద్యమకారులు, సోమవారం ఆయన స్వగృహంలో ఉద్యమకారుడి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఎప్పుడు తన వెంట ఉండి ఉద్యమంలో పాల్గొన్నారు అన్నారు.



ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు ఓరిగంటి సత్యనారాయణ పరితపించారని కన్నీటి భావోద్వేగంతో పేర్కొన్నారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు. వారి వెంట జిల్లా నాయకులు కిషన్ రావు, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,రేతినేని శ్రీనివాసరావు, పెండెం రాంమ్మూర్తి,పోలేపాక రామచంద్రు పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, నాయకులు గంగరాజు ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షుడు అంబటి రాములు,కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ, వామ పక్ష నాయకులు సహచర ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరి ద్వారా బూర్గుపల్లి నర్సిరెడ్డికి బిఆర్ఎస్ సాయం

*రాజాపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త*



రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన రేకులపల్లి నర్సి రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ కదలలేని స్థితిలో ఉన్న కారణంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామ చంద్రారెడ్డి సహకారంతో సోమవారం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మానసికంగా ధైర్యం అందించారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజపేట మండలం టిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి,, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బంగారు రెడ్డి, మాజీ సర్పంచ్ రేకులపల్లి మహిపాల్ రెడ్డి, కలకుంట్ల వైకుంఠం తదితరులున్నారు.

## అయ్యప్ప స్వామి దివ్య మహా పడిపూజ కార్యక్రమానికి భక్తులు తరలి రావాలి

*మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్*

2ఈనెల 4వ తేదీన హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని భాస్కరుని రఘునాధ రాజ గురుస్వామి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన ఉదయం నుండి అయ్యప్ప స్వామి నూతన విగ్రహం, ఊరేగింపు,ఎదుర్కోలు, పంబా అరటు సాయంత్రం అయ్యప్ప స్వామి మహా దివ్య పడిపూజ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ దివ్య మహా పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం

*గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

గూడూరులోని గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో సోమవారం అయోధ్యాపురం పిహెచ్సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వాతావరణ మార్పుల వల్ల వస్తున్న చిన్నచిన్న జబ్బులతో భాధపడుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసారు. ఆశ్రమ పాఠశాలకు చెందిన 36 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఒకరిని జ్వర పీడితుడిగా గుర్తించి అతనికి మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించినట్లు పిహెచ్సి వైద్యాధికారిణి యమున తెలిపారు. మిగిలిన విద్యార్థులు దురద, జలుబు, దగ్గు వంటి వాటితో భాధపడుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. శిబిర నిర్వహణ సందర్భంగా విద్యార్థులను సమావేశ పరచి వ్యాధుల నివారణ పట్ల వారికి అవగాహన కలిగించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి తీసుకోవాల్సిన జాగ్ర త్తలను, అనారో గ్యం బారిన పడకుండా వ్యవ హరించాల్సిన తీరును వైద్యా ధికారిణి విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలకు చెందిన కిచెన్ను, స్టోర్ రూం, డార్మెటరీ హాల్స్, మరుగుదొడ్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో పల్లెదవాఖాన వైద్యురాలు ప్రతిభ, పాఠశాల హెచ్ఎం ఈసం సుధాకర్, వార్డెన్ సురేందర్, హెచ్ఇఓ లోక్యానాయక్, సూపర్వైజర్ గణేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బుసిరెడ్డి పుల్లారెడ్డి కి పలువురి నివాళి.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



నిడమనూరు ఏఎంసీ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి సోమవారం పితృవియోగం జరిగింది. మండలంలోని దుగ్గేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఏఎంసి వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తండ్రి పుల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహంపై ఏఎంసీ చైర్మన్ అంకతి సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి తో సహా పాలువూరు నాయకులు మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అమరేందర్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి, సూదిని వెంకటరెడ్డి, పోల గాని సైదులు గౌడ్ అంజిరెడ్డి తదితరులున్నారు.

## మాడుగులపల్లిలో సర్వే వివరాలను నమోదు చేస్తున్న ఆపరేటర్లు

*మాడుగులపల్లి, డిసెంబర్ 2 ప్రభాత వార్త :*



మాడుగులపల్లి మండలంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సామజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, కుల గణన సర్వే వివరాలను మండల కేంద్రంలోని (ఎంఆర్సి) మండల విద్యా వనరుల కేంద్రంలో దరఖాస్తు దారుల వివరాలను కంప్యూటర్లలో నమోదుచేస్తున్న ఆపరేటర్లు డాటా ఎంట్రీ చేసే క్రమంలో ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని ఆపరేటర్లకు సూచించినట్లు, డాటా ఎంట్రీకి సంబందించిన వివరాలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి పరిశీలిస్తున్నట్లు మాడుగులపల్లి ఎంపిడివో తిరుమల స్వామి తెలిపారు.

## పార్వతీ భీమ లింగేశ్వర స్వామి ఆలయంలో శాంతి కళ్యాణము

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, డిసెంబర్ 2.*

హుజూర్ నగర్ పట్టణంలోని పార్వతీ సమేత భీమలింగేశ్వర స్వామి ఆలయంలో శాంతి కళ్యాణం సోమవారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఈవో కొండారెడ్డి, చిన్నం సురేష్, కంచర్ల అరవింద రెడ్డి, పొనుపాటి అశోక్, శ్రీనివాస్ రెడ్డి, సుబ్రహ్మణ్య శర్మ, రవికుమార్ చార్యులు, తదితర భక్త బృందం పాల్గొన్నారు



## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా షేక్ యాకూబ్

*గరిడేపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త*



:సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులుగా గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన షేక్ యాకూబ్ . సూర్యాపేట జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మూడో మహాసభలలో జిల్లా కమిటీ సభ్యులుగా యాకూబ్ ను ఎంపిక చేశారు. షేక్ యాకూబ్ ప్రస్తుతం గరిడేపల్లి మండలం సిపిఎం పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 1989లో సిపిఎం పార్టీలో సభ్యునిగా ఉన్న యాకూబ్ 1990లో అబ్బిరెడ్డిగూడెం గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం 2007లో ట్రాక్టర్ల సంఘం గరిడేపల్లి సిఐటియు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. నాలుగు సార్లు మండల కార్యదర్శిగా ఎన్నికై పనిచేస్తున్న యాకూబ్ ను జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల పలువురు సిపిఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ మండలంలో సిపిఎం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## సంఘ పటిష్టతకు సంఘటితంగా కృషి చేద్దాం



*త్రిపురారం. ప్రభాతవార్త:*

తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం పటిష్టతకు అందరం సంఘటితంగా కృషి చేద్దామని సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాణావత్ సైదులు నాయక్ అన్నారు. సోమవారం స్థానిక మండల నూతన గిరిజన ఉపాధ్యాయ నూతన కార్యవర్గాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కొరకు గిరిజన ఉపాధ్యాయులు వివిధ ఉపాధ్యాయ సంఘాల్లో ఉన్నప్పటికీ సామాజికంగా కులపరంగా ఏర్పడిన గిరిజన ఉపాధ్యాయుల సంఘపటిష్టతకు అందరూ సంఘటితంగా కృషి చేయాలన్నారు. అనంతరం సంఘం మండల గౌరవ అధ్యక్షులుగా ఎంపికైన రమావత్ రవి నాయక్(లీనివీ), సంఘం అధ్యక్షులు పానుగోతుకపుర నాయక్, ప్రధాన కార్యదర్శి ధరావత్ కిరణ్, ఉపాధ్యక్షులు ఎం. సరోజ, ఎం రామా నాయక్, కోశాధికారి ఆర్ మోతిలాల్ నాయక్ లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్, భాష నాయక్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సక్రు నాయక్, దశరథ్,వాసు, హరి, హనుమ, లలిత, హిమబిందు తదితరులున్నారు.

## విద్యార్థులకు ఆల్ఇన్వన్ బుక్కుల పంపిణి

*కేసముద్రం, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

మండలంలోని కోమటిపల్లి ఉన్నతపాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వరంగల్ రోటరీక్లబ్వారి ఆధ్వర్యంలో సోమవారం ఆల్ఇన్వన్ బుక్కులు పంపిణి చేసారు, ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జ్యోతి మాట్లాడుతూ ఎన్ఆర్ఐలు ఆత్మకూరి వాగ్దేవి రాంగోపాల్ల సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారు ఈ పుస్తకాలను అందజేసారని, వార్షిక పరీక్షలకు ఎంతగానో ఉపయోగపడే ఈ పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుస్తకాలు పంపిణి చేసేందుకు క్లబ్వారు ముందుకు రావడానికి చొరవ చూపిన ఉపాధ్యాయులకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం, శ్రీనివాస్రెడ్డి, నంరేందర్, రంగయ్య, మాధవ్, దయాకర్, మధుకర్ పాల్గొన్నారు.

## బావిలో పడి బాలిక మృతి

*కేసముద్రం, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు వ్యవసాయబావిలో పడి ఓ బాలిక మృతి చెందిన సంఘటన మండలంలోని బేరువాడ శివారు బోడనంద్యాతండాలో సోమవారం జరిగింది. కేసముద్రం ఎస్ఐ మురళీధర్రాజు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బోడనంద్యాతండాకు చెందిన బోడ దేవి, లాల్యాల కూతూరు శ్రావణి (14) తమ ఇంటి సమీపంలో ఉన్న వ్యవసాయబావి వద్దకు వెళ్లిన క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి అందులో పడిపోయింది. ఎవరు చూసేవారు లేక ఆమెను కాపాడలేకపోవడంతో ఆమె మృతి చెందింది. కాగా తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ మురళీధర్రాజు తెలిపారు.